


# వార్తాప్రభ


RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States






సంపుటి : 24 | సంచిక : 33 | ది. 1-4-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ షురూ.. గవర్నర్‌కు జాబితా!



**హైదరాబాద్, మార్చి 31 (వార్తాప్రభ) :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం రెడీ అయింది. ఏప్రిల్ 3వ తేదీ అని ఆది నుంచి ప్రచారం జరుగుతున్నా.. దీనిని రెండో తేదికి మార్చినట్టు తాజాగా ప్రచారంలోకి వచ్చింది.మరోవైపు.. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క తదితరులు గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలుసుకున్నారు. రవీంద్ర భారతిలో జరిగిన ఉగాది పర్వదిన వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి,కార్యక్రమం అనంతరం రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. ఈ క్రమంలోనే ఏకాంతంగా అరగంట సేపు సీఎం, గవర్నర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వర్గ విస్తరణకు సంబంధించిన అంశాన్ని గవర్నర్‌తో రేవంత్‌రెడ్డి చర్చించినట్టు తెలిసింది. అంతేకాదు.. ఇప్పటికే రెడీ చేసిన నూతన మంత్రుల జాబితాను కూడా ఆయనకు అందించారని విశ్వసనీయ వర్గాల సమాచారం. దీనిని బట్టి ముగ్గురు నుంచి నలుగురు కొత్తవారికి మంత్రివర్గంలో చోటు కల్పించనున్నట్టు తెలిసింది. దీని ప్రకారం.. సీనియర్లు, జూనియర్ల కలగలుపుగా నూతన మంత్రుల కూర్పు ఉన్నట్టు తెలిసింది. అలాగే.. రెడ్డి సామాజిక వర్గానికి ఒకటి, ఎస్సీ, ఎస్టీలకు ఒక్కొక్క సీటును, బీసీలకు రెండు సీట్లు కేటాయించినట్టు తెలిసింది. పేర్ల విషయానికి వస్తే.. అత్యంత గోప్యంగా ఉంచారు. ఎక్కువ మంది ఆశావహులు ఉండడంతో ఇప్పుడే పేర్లు వెల్లడించడం ద్వారా లేని పోని వివాదాలకు తెరదీసినట్లు అవుతుందని భావిస్తున్నారు. దీంతో పేర్ల విషయాన్ని అత్యంత గోప్యంగా ఉంచారు. మొత్తానికి ఏప్రిల్ 2న మంత్రివర్గ విస్తరణ ఖరారైందని సమాచారం.

## ప్రత్యేక విమానంలో ముంబైకి కొడాలి నాని

**హైదరాబాద్,మార్చి 31 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానిని మెరుగైన చికిత్స కోసం ముంబైకి తరలించారు. కొద్దిరోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. గత ఐదు రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. గుండెకు సంబంధించిన సమస్యతో మాజీ మంత్రి బాధపడుతున్నారు. ఈ క్రమంలో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు ఆయనను తీసుకుని కొద్దిసేపటి క్రితమే ప్రత్యేక విమానంలో ముంబైకు బయలుదేరి వెళ్లారు. మెరుగైన చికిత్స కోసం ముంబైకి తరలించినట్లు చెబుతున్నప్పటికీ గుండె సంబంధిత వ్యాధితో పాటు ఇతర డిజీస్‌లు కూడా ఆయనకు సోనినట్లు సమాచారం. కాగా.. హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రిలో జీర్ణకోస సంబంధిత వ్యాధితో అడ్మిట్ అయ్యారు మాజీ మంత్రి. అయితే ఆయనకు గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెకు సంబంధించి మూడు వాల్వ్ పూడుకుపోయినట్లు తెలుస్తోంది. మాజీ సీఎం జగన్.. హైదరాబాద్‌లోని ఆస్పత్రి వైద్యులతో మాట్లాడిన సమయంలో ఈ విషయాన్ని తెలియజేశారు. దీనిపై హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో ప్రయత్నాలు చేసినప్పటికీ సఫలీకృతం కాకపోవడంతో ఆయనను వెంటనే ఎయిర్ అంబులెన్స్‌లో ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో హైదరాబాద్ నుంచి ముంబైకి తరలించారు. ఇటీవల వల్లభనేని వంశీని అరెస్ట్ చేసిన సమయంలో విజయవాడ జిల్లా జైలు దగ్గరకు కొడాలి నాని వచ్చారు. ఆరోజు చాలా యాక్టివ్‌గా ఉన్న నాని.. ఆ తరువాత జీర్ణకోస సంబంధిత వ్యాధి ఉందంటూ హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. అయితే కొడాలి నానిని పూర్తిగా పరీక్షించిన వైద్యులు.. ఆయన గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేలా కార్యాచరణ

- ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ చర్చలు





**అమరావతి, మార్చి 31 (వార్తాప్రభ) :** వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ఈ మేరకు భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సోమవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో చర్చలు జరిపింది. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి ప్యాకేజీని మంజూరు చేసిన తర్వాత తదనంతర పరిణామాలపైనా, తీసుకోవాల్సిన చర్యలపైనా ప్రధానంగా చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ... రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం(ఎస్పీఎఫ్)తో ప్లాంట్‌కు భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చినందుకు ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు స్టీల్ ప్లాంట్ పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం, ప్రస్తుతం పనిచేస్తున్న 2 బ్లాస్ట్ ఫర్నేసులతో పాటు, 3వ ఫర్నేస్‌ను కూడా తిరిగి ప్రారంభించడం వంటి అంశాలను ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చర్చించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ తో తమ రాష్ట్రానికి భావోద్వేగ అనుబంధం ఉందని, దీనిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేందుకు తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని, ఆర్థిక సాయం ప్రకటించినందుకు ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్రానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమన్వయంతో కలిసి పనిచేయాలని, ఉక్కు కర్మాగారానికి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని చెప్పారు. ఇందుకు అవసరమైన సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్వహణ వ్యయం తగ్గించుకోవడంతో సమర్థత, సామర్థ్యం పెంచుకోకపోతే ఆశించిన ఫలితాలు రావని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, జాయింట్ సెక్రటరీ అభిజిత్ నరేంద్ర, ఎన్ఎండీ సీఎండీ అమితవ ముఖర్జీ, ఆర్ఐఎన్ఎల్ ఇన్చార్జ్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, మెకాన్ సీఎండీ ఎస్కే వర్మ, ఎంఎస్టీసీ లిమిటెడ్ సీఎండీ మనోబేంద్ర ఘోషల్ పాల్గొన్నారు.

## బ్రాండ్ బాబుతో పాటు బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది!

- 10నెలల్లోనే రాష్ట్రానికి రూ.8లక్షల కోట్ల పెట్టుబడులు
- ఏపి ఆర్థికాభివృద్ధిలో విశాఖ నగరం గుండెకాయ లాంటిది
- విశాఖ నగరాన్ని ఎకనమిక్ పవర్ హౌస్ గా తీర్చిదిద్దుతాం
- దేశంలో 5వ అతిపెద్ద ఆర్థికనగరంగా విశాఖ మహానగరం
- తాజ్ - వరుణ్ బే శాండ్స్ హెూటల్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన






**విశాఖపట్నం,మార్చి 31 (వార్తాప్రభ) :** బ్రాండ్ "బాబు" తిరిగి వచ్చాడు.. దాంతోపాటు బ్రాండ్ వైజాగ్ తిరిగొచ్చింది... ఒక ప్రభుత్వంగా బ్రాండ్ వైజాగ్‌ను పునరుద్ధరించాలని మేము నిశ్చయించుకున్నాం. గత 10నెలల చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వంలో పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని పెంపొందించి, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగలిగాం, వ్యాపార అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి, రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలను రప్పించగలిగామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ బీచ్ రోడ్డులో తాజ్ వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన వరణ్ బే శాండ్స్ పేరిట నూతనంగా నిర్మించతలపెట్టిన కొత్త అత్యాధునిక హెూటల్, ఆఫీస్ టవర్ కు మంత్రి లోకేష్ తల్లి భువనేశ్వరితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... వైజాగ్ ఎల్లప్పుడూ మా హృదయానికి దగ్గరగా ఉంటుంది. ఈ నగరం కేవలం ఒక అందమైన తీరప్రాంతం మాత్రమే కాదు, తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. దశాబ్ధాలుగా వైజాగ్ మాకు అండగా నిలిచింది. ప్రపంచస్థాయి పెట్టుబడి గమ్యస్థానంగా విశాఖను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం. నేటి ఈ కార్యక్రమం మా దార్శనికతకు నిదర్శనం. తాజ్ వరుణ్ గ్రూప్ అధినేతలు, గౌరవనీయ పరిశ్రమ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, ఈరోజు ఇక్కడకు వచ్చిన విశిష్ట అతిథులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గత పాలకులు విధ్వంసక విధానాలతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వ్యాపార వాతావరణానికి అపారమైన నష్టాన్ని కలిగించారు. అప్పటి ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఎంతోమంది పెట్టుబడిదారులు పొరుగురాష్ట్రాలకు తరలివెళ్లారు. ప్రధాన ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయి. గత ప్రభుత్వ తిరోగమన విధానాలు ఆర్థిక స్తబ్దతకు దారితీశాయి. ఫలితంగా రాష్ట్రంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టాలని ప్లాన్ చేసిన లులు వంటి కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయి.

**విశాఖలో ఐటి ద్వారా 5లక్షల ఉద్యోగాలు..** అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు, 2019లో రాష్ట్రమంతటా ఎదురుగాలి వీచినా విశాఖలో మమ్మల్ని ఆదరించారు. చంద్రబాబునాయుడు గారిని 53రోజులు జైలులో నిర్బంధిచినపుడు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్నది మా నినాదం. వరుణ్ గ్రూప్ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్స్ కేవలం విశాఖకే ఐకానిక్ కాదు, యావత్ భారతదేశానికి ఐకానిక్ గా నిలవబోతోంది. గత అయిదేళ్లలో రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలతోపాటు విశాఖప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారు. తమ అధినేత చంద్రబాబునాయుడు రామతీర్థం వెళ్తుంటే డంపర్లు, టిప్పర్లు అడ్డుపెట్టారు. ఎయిర్ ఇండియా నుంచి త్వరలో రాష్ట్రానికి శుభవార్త రాబోతోంది. భారతదేశ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో విశాఖ రీజియన్ కీలకపాత్ర వహించబోతోంది. విశాఖను ఐటి హబ్ గా అభివృద్ధిచేసి, రాబోయే అయిదేళ్లలో యువతకు 5లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అన్నింటికంటే ముఖ్యమైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, టూరిజం మంత్రి దుర్గేష్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రాష్ట్రంలో రాబోయే 5ఏళ్లలో 50వేల హెూటల్ రూమ్ లు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖ నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం ఇప్పటికే అందుబాటులో ఉంది.

## న్యాయ విద్యలో స్వర్ణ "దీపిక"





**అవనిగడ్డ,మార్చి 31 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా మొవ్వ గ్రామానికి చెందిన తాతినేని దీపిక న్యాయ విద్యలో గోల్డ్ మెడల్ సాధించింది.క్రమశిక్షణతో విద్యనభ్యసించి న్యాయ విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ' దీపిక ' కృష్ణా యూనివర్సిటీ లో టాపర్ గా నిలిచి బంగారు పతకాన్ని సొంతం చేసుకుంది.విజయవాడ సిద్దార్థ న్యాయ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య చేతుల మీదుగా లా డిగ్రీలో గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రం అందుకుని చిరు ప్రాయంలోనే తన ప్రత్యేకతను చాటుకుంది.

**సామాన్య ప్రజలకు సైతం న్యాయసేవలు మరింత చేరువ కావాలి - గోల్డ్ మెడల్ గ్రహీత దీపిక..** మారుతున్న సమాజం లో నాటి నైతిక విలువలు కనుమరుగవుతున్న తరుణం లో సామాన్యులకు న్యాయ సేవలు మరింత చేరువ కావాలని లా డిగ్రీ లో గోల్డ్ మెడల్ సాధించిన తాతినేని దీపిక ఆకాంక్షించారు. 2023-2024 సిద్ధార్థ న్యాయ కళాశాల లా డిగ్రీ లో అత్యధిక మార్క్స్ పొంది గోల్డ్ మెడల్ సంపాదించుకున్న దీపికది కృష్ణా జిల్లా మొవ్వ గ్రామంలోని సాధారణ మధ్య తరగతి కుటుంబం. విద్యార్థి దశ నుండి ఎంతో క్రమశిక్షణతో కేవలం పాఠ్యాంశాల పైనే కాక సామాజిక, సేవా దృక్పథం అలవర్చుకున్న దీపిక చిన్ననాటి నుండే తనదైనశైలిని ప్రదర్శించి పలు సందర్భాల్లో పండిత, పామరుల మన్ననలు అందుకుంది.

**తన విద్యా ను కూలతననుసరించి..** చల్లపల్లి లోని సన్ ఫ్లవర్, విజయ జూనియర్ కళాశాల, మచిలీపట్నం లోని స్టార్ కళాశాల లో సైతం అత్యున్నత ఫలితాలతో ఇంటర్ ,డిగ్రీ విద్య ను అభ్యసించినది. లా ప్రవేశ పరీక్ష లో సైతం 150వ ర్యాంక్ ను సాధించడం, అలాగే ఎల్ ఎల్ ఎం ప్రవేశ పరీక్ష లో 99వ ర్యాంకు ఇలా రాష్ట్ర స్థాయి ర్యాంక్ లను దీపిక కైవసం చేసుకుంది.తానుసాధించిన ర్యాంక్ ల ద్వారా సిద్ధార్థ కళాశాల వంటి మహెూన్నత కళాశాల లోనే ఎల్ ఎల్ బి లో ప్రవేశం ను దక్కించుకున్నది. సమాజం అభివృద్ధి కోసం నిత్యం జర్నలిజంలో తన తండ్రి కొనసాగిస్తున్న కృషి, ఇతర సామాజిక సమస్యల పరిష్కారంకు తన వంతు సహకారం అందించేందుకు సిద్ధం అంటూ సంసిద్ధత వ్యక్తం చేస్తుంది దీపిక విజయవాడ లోని సిద్ధార్ధ న్యాయకళాశాలగోల్డెన్ జూబ్లీ ఉత్సవం మరియు కళాశాల 39వ వార్షికోత్సవం సందర్భంగా 2023-2024 లా డిగ్రీ లో అత్యధిక ప్రతిభ కనబరచి యూనివర్సిటీ టాపర్ గా ఎంపికైన తాతినేని దీపిక కు ముఖ్య అతిథి గా విచ్చేసిన ఏపీ హై కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ఎన్ జయ సూర్య చేతుల మీదుగా గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంసాపత్రంను అందుకోవడంతో ఆ ప్రాంతానికే గర్వకారణంగా మారింది. కేవలం లా డిగ్రీ తో వచ్చిన ప్రశంసలకేపరిమితం కాకుండా మాస్టర్ లా ను సైతం అభ్యసిస్తూ వివిధ పోటీ పరీక్షల ద్వారా ఉన్నత స్థానాలు పొందేందుకు పోటీ పడుతూ యువ విద్యార్థి లోకంకు ఆదర్శంగా ఉండటం అభినందనీయం అంటూ స్థానిక ప్రముఖులు పెద్దలు ఉపాధ్యాయులు ఆశీస్సులు అభినందనలు తెలియజేస్తున్నారు.




## పులిగడ్డ వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం..



**అవనిగడ్డ,మార్చి 31 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా పులిగడ్డ వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది.లారీ , కారు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురి ప్రాణాలు ఘటనాస్థలంలోనే అనంతవాయువుల్లో కలిసిపోగా మరో చిన్నారి చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది.మరో ఇద్దర్ని మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. కారులో ప్రయాణిస్తున్న తెనాలికి చెందిన ముగ్గురు వ్యక్తులు గిడుగు రవి మోహన్ బాబు, అతని భార్య అరుణ, మనవడు షణ్ముఖ సంఘటన స్థలంలోనే మృతి చెందారు. తీవ్ర గాయాల పాలైన పల్లవి, సాత్విక, సందీప్ లను మెరుగైన చికిత్స కోసం మచిలీపట్నం ప్రభుత్వాసు పత్రికి తరలించగా చిన్నారి సాత్విక చికిత్స పొందుతూ మృతి చెందింది.తెనాలి నుంచి మోపిదేవి కారులో వస్తుండగా మార్గమధ్యంలో ప్రమాదం జరిగింది.పోలీసులు ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## హంస అవార్డులు అందుకున్న నాట్యాచార్యులు..



**అవనిగడ్డ,మార్చి 31 (వార్తాప్రభ) :** శ్రీ విశ్వావసునామసంవత్సరం ఉగాది సందర్భంగా హంస అవార్డులకు ఎంపికైన ప్రముఖ నాట్యాచార్యులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలోనే తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా సత్కరించారు. వారిని కళా రత్న అవార్డుతో హంస జ్ఞాపికతోశాలువాలతో అభినందించారు. కూచిపూడి నాట్యాచార్యులైనడాక్టర్ పసుమర్తి వెంకటేశ్వర శర్మ(హైదరాబాద్), పి.ఎస్ .తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం ఉప ప్రధానాచార్యులు డాక్టర్ చింతా రవి బాలకృష్ణ(కూచిపూడి) లను సత్కరించారు.

# యోగిని మృతికి అమలాపురం ప్రెస్ క్లబ్ సభ్యులు సంతాపం



**అమలాపురం,మార్చి 31 (వార్తాప్రభ) :** పాత్రికేయులు చొల్లంగి అప్పాజీ తల్లి యోగిని మృతికి సంతాపంగా అమలాపురం ప్రెస్ క్లబ్ సభ్యులు సోమవారం ఇందుపల్లి లోని వారి స్వగృహానికి వెళ్లి సంతాపం తెలిపారు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండేపూడి సత్యనారాయణ ,భూల సామ్యూల్ సభ్యులు పేయ్యల వెంకటేశ్వరరావు కుడు పూడి వెంకట సుబ్బారావు జీవి రమణమూర్తి, ఎన్ నారాయణరావు, కోరుమిల్లి రాము వాకపల్లి వెంకటేశ్వరరావు, జాషువా , పూటాల చిరంజీవి, నిమిష కవి, ఎం విజయ్ కుమార్, శీలం సుబ్రహ్మణ్యం, కుడుపూడి సత్యనారాయణ, చొల్లంగి ప్రసాద్,చప్పిడి సుబ్రమణ్యం,సంతాపం తెలియపరిచారు.

## నోరు ఊరించే చిన్న రసాలు డజను 350 రూపాయలు



**విస్సన్నపేట,మార్చి 31 (వార్తాప్రభ) :** మామిడి పంటకు అత్యధిక దిగుబడి ఇచ్చే ప్రాంతం ఉభయ కృష్ణ ఎన్టీఆర్ జిల్లాలుగా ప్రసిద్ధి చెందటం అందరికీ తెలిసిందే. నూజివీడు కేంద్రం మామిడి పంటను ఒక బ్రాండ్ గా చెప్పుకుంటారు. నూజివీడు తీయమామిడి, బంగినపల్లి, రసాలు, తోతాపూరి( కలెక్టర్), చెరుకు రసాలు కొత్త పల్లి కొబ్బరి తదితర రకాలు సమృద్ధిగా పండే ప్రాంతంగా చెప్పుకుంటారు. ఈ ప్రాంతం నుండి బొంబాయి కలకత్తా ఢిల్లీ పూనా అహ్మదాబాద్ ప్రాంతాలకు స్థానిక కమిషనర్లు ఎక్స్పోర్ట్ చేయడం జరుగుతుంది. చిన్న రసాలు ఊరగాయ పచ్చళ్ళు పెట్టేందుకు స్థానిక ప్రజలు ఆసక్తి చూపుతారు కొన్ని ప్రాంతాలలో కొత్తపల్లి కొబ్బరి జాతి మామిడికాయలను ఊరగాయ పెట్టటం చూస్తూ ఉంటాం అత్యధికులు ఏప్రిల్, మే మాసాలలో చిన్న రసాలతో ఊరగాయ పచ్చళ్లను పట్టి ఆర్డర్లపై పలు రాష్ట్రాలకు కొరియర్ల ద్వారా ఎగుమతి చేయటం కూడా స్థానికులు చేస్తూ ఉంటారని తెలుస్తోంది. స్థానిక రైతులతో సంబంధాలు ఉన్నా ప్రజా ప్రతినిధులు అధికారులు మామిడి పండ్లను బహుమతు లుగా దేశ విదేశాలకు పంపి తమ సంబంధ బాంధవ్యాలను మెరుగుప రుచుకునేందుకు వారధి కావడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు అని మామిడి రైతులు అనుకుంటున్నారు.

## ఇంటెలిజెన్స్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ పదవి విరమణ



**అమలాపురం,మార్చి 31 (వార్తాప్రభ) :** అమలాపురం టౌన్ ఇంటిలి జెన్స్ సబ్ ఇన్స్పెక్టర్ గుబ్బల రామకృష్ణ ఉద్యోగ విరమణ కార్యక్రమం సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయ ంలో ఘనంగా జరిగింది. ఈసందర్భంగా అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో పాత్రికేయులు ఇంటిలిజెన్స్ ఎస్సై రామకృష్ణకు వీడ్కోలు పలికారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో రామకృష్ణ ఎనలేని సేవలు అందించారని, ఆయన సేవలు మరువలేనివని, ఆయనకు మీడియా తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కుడిపూడి సుబ్బారావు, గుత్తుల మూర్తి,నిముష కవి, ఎం. విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్లో గ్రాడ్యేషన్ డే వేడుకలు







**విశాఖపట్నం,మార్చి 31 (వార్తాప్రభ) :** విశాఖపట్నంలోని సంసిద్ ఇం టర్నేషనల్ స్కూల్ 2024-25 విద్యా సంవత్సరం ముగింపు సంద ర్భంగా గ్రాడ్యేషన్ డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించింది. ఈ కా ర్యక్రమం చిన్నారి గ్రాడ్యేట్లకు , వారి గర్వంతో నిండిన తల్లిదండ్రులకు, గురువులకు చిరస్మరణీయంగా నిలిచింది. ప్రీ-ప్రైమరీ విభాగానికి చెందిన కిండర్‌గార్టెన్ విద్యార్థులు నృత్యం, సంగీత ప్రదర్శనలతో తమ ప్రతిభను ఆవిష్కరించారు. వీరి ఆత్మవిశ్వాసం మరియు ప్రతిభను చూసి ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి జి. భారతి, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.ఎస్. శెట్టి, సమన్వయకర్తలు ఎం. శ్రీనివాస రావు, సుమ ప్రియా, అశ్విని హాజరై చిన్నారులకు గ్రాడ్యేషన్ సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో తల్లి తండ్రుల తరుపున సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతి రావు మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం నిర్వహించిన గ్రాడ్యేషన్ కార్యక్రమం విద్యార్థుల లో ఆలోచనా శక్తిని పెంపొందించి చదువుల్లో ముందడుగు వేయడానికి దోహదపడుతుందన్నారు. సర్టిఫికేషన్ అందుకున్న చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమం, విద్యార్థుల ప్రతిభను వెలికితీయ డంలో మరియు వారిని ప్రోత్సహించడంలో స్కూల్ అంకితభావాన్ని మరోసారి రుజువు చేసింది. ఈ కార్యక్రమం లో చిరంజీవులు వేదుల కార్తికేయ, జితేంద్ర, కలిదా,అశ్రీమాలు తమ యాంకరింగ్ తో తల్లిదండ్రులను, ఆహూతులను అలరించారు.

# పగడాల ప్రవీణ్ కుమార్ మృతికి నిరసనగా కాకినాడలో శాంతి ర్యాలీ

● జనసంద్రమైన కాకినాడ





**కాకినాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** ప్రతికరం వద్దు ప్రేమతత్వమే ముద్దు అనే నినాదంతో అంతర్జాతీయ సువార్తికుడు ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా కాకినాడ క్రైస్తవ సమాజం ఆధ్వర్యంలో భాను గుడి సెంటర్ నుండి కలెక్టరు కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా కాకినాడ క్రైస్తవ జేఏసీ సభ్యులు బిషప్ జ్యోతి కుమార్ రెడ్డి, రెవ.డాక్టర్ జోసఫ్ బెన్నీ, సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బిహెచ్.వి. మూర్తి రాజు, ఎఐసిసి కాకినాడ జిల్లా అధ్యక్షుడు బ్రదర్ రిక్కీ గూటం లు మాట్లాడుతూ అంతర్జాతీయ సువార్తికుడు ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ లోకానైని కలచి వేసిందని, తెలుగు రాష్ట్రాలతో పాటు యావత్ భారతదేశం ప్రవీణ్ పగడాల మృతిపై దిగ్భ్రాంతికి లోనయిందన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ లోకానికి నోటని ఆయన మృతితో క్రైస్తవ సమాజానికి పలు అనుమానాలు ఉన్నాయని, ఆయన రోడ్డు ప్రమాదంలో మరణించారా,ఎవరైనా హత మార్చి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారా,అనే విషయాలను పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి తమకు తెలియజేయాలన్నారు. ఇకపై క్రైస్తవులపై ,చర్చిలపై దాడులు జరిపితే సహించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు వెల్లడించారు. ఈ శాంతి ర్యాలీకి సిపిఎం పార్టీ దువ్వ శేషుబాబ్జి,పలివెల వీరబాబు,పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు దూసర్లపూడి రమణ రాజు తమ మద్దతు తెలిపి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవ సమాజం శాంతిని కోరుకుంటుందని,అటువంటి క్రైస్తవులపై దాడులు జరగకుండా రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాకు,ఎఐసిసి,రన్ ఫర్ జీసస్ కో-ఆర్డినేటర్ అంకిత్ రెడ్డి ,పోలిపల్లి జీవన్, ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ ప్రభావతి (రమ్య హాస్పిటల్) ఎం.విజయకుమార్,ఎండి రాజు, జాన్ (ఏటిమొగ)దొమ్మేటి సామ్యూల్ సాగర్, సామ్యూల్ సాల్రైటి,ఏఐసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, సివైఎఫ్ యూత్ కాకినాడ వివిధ చర్చిలకు సంబంధించిన సభ్యులు, క్రైస్తవ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహా నగరాలకు దీటుగా.. మిత్ర హాస్పిటల్లో అత్యాధునిక వైద్య సేవలు

● అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో నూతన ఆసుపత్రి ప్రారంభం ● పారదర్శకంగా రోగ నిర్ధారణ.. పరిపూర్ణ వైద్య చికిత్సలు.. అత్యున్నత ఫలితాలు ● అందుబాటులో ఎన్టీఆర్ వైద్యసేవ చికిత్సలు ● ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని డాక్టర్ కె. దుర్గా నాగరాజు వెల్లడి



**విజయవాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** మహానగరాలకు దీటుగా ఈ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించే లక్ష్యంతో మిత్ర హాస్పిటల్ ప్రారంభమైంది. ఉగాది పర్వదినం సందర్భంగా సూర్యారావుపేట నరసింహనాయుడు వీధిలో నూతన హాస్పిటల్ ను ఆదివారం లాంఛనంగా ఆరంభించారు. అత్యంత అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో చికిత్సలం దించేలా మిత్ర హాస్పిటల్ ను తీర్చిదిద్దారు. ప్రఖ్యాత ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె. దుర్గా నాగరాజు, యూరాలజిస్ట్ డాక్టర్ సతీష్ మర్రివాడ, పీడియాట్రిక్ అండ్ నియోనేటల్ సర్జన్ డాక్టర్ కె.వి. రవికుమార్, అనస్థిషియాలజిస్ట్ డాక్టర్ పి. విశ్వేశ్వరరావు.. ఈ హాస్పిటల్ నందు సేవలందిస్తారు. మిత్ర హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ దీనదయాళన్, స్పైన్ సర్జన్ డాక్టర్ అజోయ్ ప్రసాద్ శెట్టి, యూరాలజిస్ట్ డాక్టర్ సుబ్బారావు చోడిశెట్టి, ఏజీహెచ్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్, కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ పి. చంద్రశేఖరరావు తదితర ప్రముఖులు పాల్గొని, నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. దుర్గా నాగరాజు మీడియాతో మాటాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని అన్నారు. పారదర్శకంగా రోగ నిర్ధారణ, పరిపూర్ణ వైద్య చికిత్సల ద్వారా అత్యున్నత ఫలితాలు సాధిస్తాని వెల్లడించారు. తమ హాస్పిటల్ నందు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అల్పాదాయ వర్గాల వారికి వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. మహా నగరాలకు దీటుగా అత్యాధునిక ప్రమాణాలతో చికిత్సలందిస్తామని డాక్టర్ దుర్గా నాగరాజు పేర్కొన్నారు.

# ప్రతి ఉగాది నవ్వుల నామ సంవత్సరం కావాలి



**గుడివాడ, మార్చి 31 (వార్తాప్రభ) :** ప్రతి ఏటా ఉగాది పేరుతో వచ్చినా అది నవ్వుల నామ సంవత్సరం అనిపించేలా ప్రజలు నవ్వుతూ గడపాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఒరిస్సా) చీఫ్ మేనేజర్ ఎం.జానకిరాం సూచించారు.. ఆదివారం స్థానిక వీర బ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో జరిగిన విశ్వావసు ఉగాది వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విశ్వకర్మ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం, గుడివాడ సాహితీ మిత్రులు సంస్థ ల సంయుక్తంగా ఈ వేడుకలను నిర్వహించారు. సంఘాల అధ్యక్షుడు వసుధ బసవేశ్వర రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ విశ్వకర్మ ఉద్యోగ సంఘ కార్యక్రమాలను నిర్వహిస్తూనే, సంఘీయులలోని సాహిత్యాభిరుచిని కనిపెట్టి ప్రోత్సహిస్తున్నామన్నారు.. అక్కినేని నాగేశ్వరరావు కళాశాల అధ్యాపకురాలు డా.ఎం సువర్చల, విశ్రాంత ఉపాధ్యాయులు వంగిపురపు వీర రాఘవా చారి, ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు.. తొలుత బ్రహ్మశ్రీ కందేవు వీర భోగ వసంతారాయ శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించగా, బ్రహ్మశ్రీ కవులూరు వర ప్రసాద్ సిద్ధాంతి ఆశీస్సులు అందజేశారు. సాహితీ మిత్రుల సంస్థ ఇటీవల నిర్వహించిన కవితల పోటీలలో ప్రథమ బహుమతిని విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చారిత్ర అధ్యాపకురాలు డా.పామర్తి లీలావతి సాధించగా తృతీయ బహుమతిని సాధించిన పి.వి.వి.నాగ రాజకుమారి లను, కవిత్వ రంగంలో విశేష కృషి చేస్తున్న బత్తిన ఆగస్తేశ్వరరావు, ఆముదాల గోపి లను ఘనంగా సత్కరించారు.. అనంతరం జరిగిన కవి సమ్మేళనం లో సాహితీ మిత్రులు సంస్థ సభ్యులు పాల్గొని తమతమ కవితలు వినిపించారు. రెండు సంస్థల సభ్యులు విరివిగా పాల్గొన్నారు.ప్రథమ బహుమతి విజేత డాక్టర్ పామర్తి లీలావతి మాట్లాడుతూ తాను దేవదాసు శిష్యురాలిని అని ఆయన సాన్నిహిత్యంలో అనేక బహుమతులు సాధించానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాను రచించబోయే వర్ణాల స్వరాలి కలంకారి ముఖచిత్రాన్ని ప్రముఖ వ్యాపారావేత్త విజయలక్ష్మి ఫ్రూట్స్ అధినేత శాయన గాంధీ, సాయన కృష్ణర్జునల చేతుల మీదుగా ప్రారంభింపచేశారు.

# తీర ప్రాంత గ్రామాలకు తాగునీటి సరఫరా..!

**కోడూరు,మార్చి 31 (వార్తాప్రభ) :** అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో తీర గ్రామాలకు త్రాగునీరు అందించారు. కోడూరు మండలం చింతకోళ్ల, పాలకాయతిప్ప గ్రామాల్లోని ప్రజలకు సోమవారం మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ఉమ్మడి రాష్ట్ర మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జ్ఞాపకార్థం ప్రారంభించిన మండలి ఫౌండేషన్ ద్వారా ఆయా గ్రామాలకు నలభై వేల లీటర్ల త్రాగునీరు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, పార్టీ నాయకులు పూతబోయిన కరుణకుమార్, పూతబోయిన సీతారత్న సాయిబాబు, శ్రీ గోకనేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కడవకొల్లు శ్రీనివాసరావు, తాతా శ్రీరామమూర్తి, కడవకొల్లు రంగా, ముద్దినేని చంద్రరావు, సనకా జగన్, బెల్లంకొండ వెంకటేశ్వరరావు, గాదె శ్రీనివాసరావు, గల్లా బాల భాస్కరరావు పాల్గొన్నారు.



# అంకెల గారడి వద్దు..

● వాస్తవాలకు దగ్గరగా 117 జీవో సవరణ ఉత్తర్వులు ఉండాలి. ● రాష్ట్రంలో ప్రతి గ్రామ వార్డు సచివాలయంలోనూ ఒక మోడల్ ప్రైమరీ పాఠశాల ఉండాలి. ● ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్చాలి లేదా యధావిధిగా కొనసాగించాలి. ● హై స్కూల్ ప్లస్ వ్యవస్థను కొనసాగించాలి ● నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ గూగుల్ మీట్ సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి

**విజయవాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సుమారు 40,000 వేల పోస్టులకు పైన పోస్టులు ఖాళీగా ఉన్నాయని లోక్ సభ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ మన రాష్ట్రంలో 16,000 పైన ఉపాధ్యాయ పోస్టులు మిగులు గా ఉన్నాయని చెప్పడంలో అర్థం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం అంకెలు గారడీలను కాకుండా వాస్తవానికి దగ్గరగా 117 జీవో సవరణ ఉత్తర్వులు ఉండాలని నవ్యాంధ్ర టీచర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గూగుల్ మీట్ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం అభిప్రాయపడినట్లు అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు లు ఒక ప్రకటనలు పేర్కొన్నారు. 117 జీవోలో ఉపాధ్యాయులపై పనిభారాన్ని 20 శాతం పైన పెంచారని ఆ విధంగా ప్రతి ఆరుగురు ఉపాధ్యాయులు చేసే పనిని ఐదుగురు ఉపాధ్యాయులతో చేపించడం వలన ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి గురవటం ఉన్నత పాఠశాలలో విద్య నాణ్యత దెబ్బతింటుందని అదేవిధంగా ఈ పని భారం పెంచడం ద్వారా రాష్ట్రంలో దాదాపుగా 30 వేల పోస్టులు కనుమరుగయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భాష ప్రాయుక్త రాష్ట్రంగా ఏర్పడినటువంటి ఆంధ్రప్రదేశ్లో తెలుగు మాధ్యమం లేకపోవడం అన్యాయంగా పేర్కొంటూ రాష్ట్రంలో 90% తెలుగు మాట్లాడుతుండగా తెలుగు మాధ్యమ పాఠశాలలు లేకుండా చేయటం పై పునరాలోచన చేయాలని ఉన్నత పాఠశాలలో సమాంతర మాధ్యమాన్ని కొనసాగించాలని తద్వారా చదువులో వెనుకబడిన విద్యార్థులకు మాతృభాషలో చదువు నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో తగ్గకుండా కూడా ఇది దోహద పడుతుందని వివరించారు. పైన పేర్కొన్న రెండు అంశాలతో పాటు ఒక తరగతిలో ఉండే విద్యార్థుల సంఖ్య విద్య హక్కు చట్టదానికి అనుగుణంగా కాకుండా 150 శాతం పెరిగితే మాత్రమే రెండో సెక్షన్ ఇస్తామనడం భావ్యం కాదని విద్యా హక్కు చట్టం ప్రకారం సెక్షన్ సైజును కొనసాగించాలని ,40 మంది విద్యార్థులు ఒక తరగతిలో ఉంటే రెండో సెక్షన్ ను ఏర్పాటు చేయటం ,తదుపరి ప్రతి 40 మంది విద్యార్థులకు అదనపు సెక్షన్ ను ఏర్పాటు చేసే విధంగా సవరణ ఉత్తర్వుల లో ఉండాలని పేర్కొన్నారు. తదనగుణంగా స్టాఫ్ ఫ్యాటర్న్ ఇవ్వాలని అనగా ఒకటి నుంచి 5 తరగతు ల లో ఒక తరగతిలో 31 మంది విద్యార్థులు దాటితే రెండో సెక్షన్ ను ఆరు నుండి 8 తరగతిలో 35 మంది విద్యార్థులు దాటితే రెండో సెక్షన్లో 9,10 తరగతుల్లో 40 మంది విద్యార్థులు దాటితే రెండో సెక్షన్లో ఇస్తూ ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి సెక్షన్కు ఒక ఉపాధ్యాయ పోస్టును ఉన్నత పాఠశాలలో ప్రతి ఐదు సెక్షన్లకు ఏడుగురు సబ్జెక్టు టీచర్లు మరియు ఒక పిడిని ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రతి మోడల్ ప్రాథమిక పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని కేటాయించాలని ఇవి రాష్ట్రంలో కనీసం 13, 300 పైన మోడల్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని మిగిలిన పాఠశాలలను బేసిక్ ప్రాథమిక పాఠశాలలుగా మార్చలని కోరారు. 117 జీఓ స్థానంలో వచ్చే మెమో లో పేర్కొనట్లుగా ప్రాథమికోన్నత పాఠశాలలో మనుగడ పై కూడా అనేక అపోహలు ఉన్నాయని ప్రాథమికొన్నత పాఠశాలలను ఎట్టి పరిస్థితుల్లోనూ డిగ్రేడ్ చేయరాదని ఆ విధంగా చేస్తే స్థానిక ప్రజలు విద్యావేత్తలు ఉపాధ్యాయుల నుండి తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. వీలైతే ఎక్కువ ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించాలని పూర్తిస్థాయి స్టాఫ్ ఫ్యాటర్న్ ఇవ్వాలని ఉన్నత పాఠశాల గా మార్చడానికి అవకాశం లేని ప్రాథమికోన్నత పాఠశాలలో ఒక మూడు సంవత్సరాలు పూర్తిస్థాయి ఉపాధ్యాయులను కేటాయించి నాణ్యమైన విద్యను అందించి అప్పటికి ఆ పాఠశాలలో విద్యార్థులకు తక్కువగా ఉన్నట్లయితే తదుపరి నిర్ణయం తీసుకోవాలని వివరించారు. విద్యా హక్కు చట్టం సవరణలో ఆరు నుండి 18 సంవత్సరాల వయసు గల విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలని లక్ష్యంతో ఏర్పాటు చేసిన గర్ల్స్ హై స్కూల్ ప్లస్ లు మరియు కో ఎడ్యుకేషన్ హై స్కూల్ ప్లస్ లు మొత్తం రాష్ట్రంలో 502 ఉన్నాయి అని వీటిలో గర్ల్స్ హై స్కూల్ ప్లస్ పాఠశాలల్లో డిప్లమెంట్ పద్ధతిలో స్కూల్ అసిస్టెంట్లను పిజీటీలుగా తీసుకోవడం జరిగిందని 210 కోటికేషన్ హై స్కూల్ ప్లస్ వచ్చే విద్యా సంవత్సరం మొదలయ్యే నాటికి రెగ్యులర్ ప్రాతిపదికన స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించి పూర్తిస్థాయిలో 502 హైస్కూల్ ప్లస్ లను కొనసాగించాల్సిన అవసరం ఉందని దీని ద్వారా 15 నుండి 18 సంవత్సరాల వయసులో బడిమానే విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని తల్లిదండ్రులపై ఆర్థిక భారం కూడా తగ్గుతుందని ఉచితంగా నాణ్యమైన విద్యను అందించే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశారు.




# ఇమాన్,నమాజ్,రోజ,జకాత్, హజ్..ఇస్లాం మూల స్తంభాలు

● ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**నందిగామ,మార్చి 31 (వార్తాప్రభ) :** దైవిక భావనలతో, ధార్మిక చింతనలతో గడుపుతూ... 30 రోజుల పాటు "రోజ" (ఉప వాస దీక్షలు), నిత్యం నమాజుల తర్వాత సోమవారం 'ఈద్- ఉల్-ఫితర్' (రంజాన్) పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శు భాకాంక్షలు తెలియజేశారు. సోమవారం పట్టణంలోని ఈద్గా, పెద్ద మసీదు వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో సౌమ్య పాల్గొని ముస్లింలకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో ఆమె మాట్లాడుతూ ఈమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్ అనేవి ఇస్లాం మతానికి మూలస్తంభాలన్నారు. ఈ ఐదు సూత్రాలను రంజాన్ మాసంలో పాటించడం గొప్ప అవకాశంగా ముస్లింలు భావిస్తారన్నారు. ప్రతి మతానికి ఓ మూలగ్రంథం ఉంటుంది. ఈ గ్రంథంలో మతానికి సంబంధించిన ఆచార వ్యవహారాలు ఉంటాయన్నారు. ప్రపంచంలోని ముస్లింలందరికి పవిత్ర ఖురాన్ మార్గదర్శకమైనదన్నారు. అలాంటి ఖురాన్ ఆవిష్కృతమైన సందర్భమే పవిత్ర రంజాన్ అని తెలిపారు.

# "గౌరవ డాక్టరేట్" కవి గద్వాల సోమన్నకు ప్రదానం..





**కర్నూలు,మార్చి 31 (వార్తాప్రభ) :** పెద్దకడబూర్ మండల పరిధిలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంబదహాళ్ లో గణితోపాధ్యాయుడుగా పని చేస్తున్న ప్రముఖ బాలసాహి త్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్నను "గౌరవ డాక్టరేట్" వరించింది. అనతి కాల వ్యవధి లో,కేవలం బాలసాహిత్యంలో 68 పుస్తకాలు రచించి, ప్రచురించి,పలు చోట్ల ఆవిష్కరించి అరుదైన ఘనత సాధించిన సోమన్న అవిరళ కృషి గుర్తించి ISO గుర్తింపు పొందిన అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య,సాంస్కృతిక సేవా సంస్థ,గుంటూరు వారు గద్వాల సోమన్న కు "గౌరవ డాక్టరేట్" ఠాగూరు గ్రంథాలయం,విజయవాడలోప్రదానం చేశారు. పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా స్మారక కళా పరిషత్ 37వ వార్షికోత్సవం మరియు శ్రీ విశ్వావసు నామ ఉగాది సందర్భంగా ఈ అవార్డు అందజేయడం విశేషం. అనంతరం వీరి విరచిత 66వ పుస్తకం"బడి అమ్మ ఒడి" అంతర్జాతీయ గుఱ్ఱం జాషువా కళా పరిషత్ చైర్మన్ డా. పెద్దీటి యోహాను మరియు కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖుల చేతుల మీద ఆవిష్కరించారు. అదీకాక వీరి పుస్తకం "హృదయ రాగాలు"కు మహాకవి గుఱ్ఱం జాషువా జాతీయ పురస్కారం లభించింది. అవార్డు గ్రహీత, బహుముఖ ప్రజ్ఞాశాలి గద్వాల సోమన్న ను సాహితీమిత్రులు, శ్రేయోభిలాషులు,తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ మార్చి 31 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపేట్ లో రంజాన్ పండగ సందర్భంగా సోమవారం దర్గాలో రంజాన్ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి హితాన్నీ ఆకాంక్షించే పవిత్రమైన రంజాన్ పర్వదినాన్నీ అత్యంత భక్తి ప్రవత్తులతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, శామీర్ పేట్ హనుమంత్ రావు, మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, మరియు నాయకులు ఉస్మాన్, జాకీర్, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పై రవీందర్ యాదవ్ ఆగ్రహం



**శేరిలింగంపల్లి,మార్చి 31 (వార్తాప్రభ):**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టేందుకు కుట్రలు పన్నుతుండటంపై మండిపడ్డారు. హెచ్ సీయూ భూములను అమ్మాలని చూడటం అన్యాయమని ధ్వజమెత్తారు. యూనివర్సిటీ భూములను అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకోవాలనుకోవడం దారుణమన్నారు.ప్రభుత్వ నిర్ణయంతో హెచ్ సీయూ యూనివర్సిటీ ప్రాంతంలో జీవ వైవిధ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.400 ఎకరాల భూములను వేలం వేయాలని ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ పరిధిలోని పచ్చని చెట్లను నరికివేయడానికి ప్రభుత్వం పాల్పడటం కరెక్ట్ కాదన్నారు.ఆదివారం వర్సిటీ ప్రాగణంలో జేసీబీలతో చెట్లను కూల్చివేసి నేలను చదును చేసేందుకు పాల్పడ్డారని,అడ్డు వచ్చిన విద్యార్థులపై ఇష్టారాజ్యంగా దాడులు చేయడంపై రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విద్యార్థులతో ఆటలు ఆడోద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలీసుల ద్వారా భయ పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ యూనివర్సిటీని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించాలనే కుట్రలు పన్నుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.400 ఎకరాలను వేలం వేయాలనుకునే నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని,లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని రవీందర్ యాదవ్ హెచ్చరించారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మీరియాల ప్రీతం



**శేరిలింగంపల్లి,(వార్తాప్రభ):**చందానగర్ డివిజన్ లో మహమూద్ బేగ్,రషీద్,హనీఫ్ మరియు ప్రముఖులను, మిత్రులకు, శ్రేయోభిలాషులని వాళ్ళ ఇంటి వద్ద కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి వాళ్లతో పాటు పండుగ జరుపుకున్న చందానగర్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ మరియు మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల ప్రీతం.ఈ యొక్క కార్యక్రమంలో పరదేశి నాయుడు,శివ,రాకేష్ మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

### సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు నూతన సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం

**కామారెడ్డి, (వార్తాప్రభ)** తెలుగువారి నూతన సంవత్సరం అయినటువంటి శ్రీ విశ్వావసు నామ ఉగాది సంవత్సరమును పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా టీఎన్జీవోస్ మరియు టీజీవో సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు వేద పండితులు ఆంజనేయ శర్మ మరియు వారి శిష్య బృందం చే శ్రీ విశ్వావసు నామ నూతన ఉగాది వేడుకలు మరియు శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా జరిగినది.. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం లో రాష్టం మరియు కామారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయి అని చిన్న పాటి ఒడిదొడుకులు ఉన్న పాలనాపరమైన ముందు చూపుతో సమస్యలు తొలగుతాయి అని నతెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అందరికీ శుభాలను తీసుకురావాలని తెలుపుతూ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, మహిళా పండితుల పంచగా శ్రవణం ప్రశంసిస్తూ, ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన టిఎన్జీవోస్ మరియు టీజీఓ సంఘాలను అభినందించారు.పండితులు ఆంజనేయ శర్మ మాట్లాడుతూ కలక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు జరుపుకోవటం ఆనందంగా ఉందని,మహిళా పండితులతో పంచగా శ్రవణం మొట్టమొదటి సారిగా మన కామారెడ్డి లో జరిగినది అని తెలియజేసారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నవ భారత్ నిర్మాతలు!!

- సమాజ సేవ, సహాయం, అవగాహనలో యోధులు
- యూనిట్2, యూనిట్3 వాలంటీర్ల ప్రతిభ అమోఘం
- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ విశిష్ట కృషి అదుర్స్
- ప్రభుత్వ పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు వేడుక
- ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా
- ఎంపీపీ స్కూల్ హెడ్మాస్టర్ సమ్మయ్య







**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 31 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నవ భారత్ నిర్మాతలు అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా కొనియాడారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని విఠల్ నగర్ లోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ లక్ష్మీవాని హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు( డాక్టర్ జై కిషన్, పాఠశాల హెడ్మాస్టర్ సమ్మయ్య, డాక్టర్ లక్ష్మీవాణీ ) మాట్లాడుతూ..... ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూనిట్ 2, యూనిట్ 3 ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజ సేవ, సహాయం, అవగాహనలో వారియర్స్ ( యోధులు )గా నిలవడం అభినందనీయమని ప్రశంసించారు. పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడంలో సహాయపడటమే కాకుండా పర్యావరణం పట్ల బాధ్యతాయుత భావాన్ని తెలియజేశారని అభినందించారు. ఆరోగ్యం పట్ల, పోషక ఆహారం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ, అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వ్యసనాలకు మొబైల్ ఫోన్లకు బానిసలుగా మారద్దని బాగా చదువుకొని ఉజ్వలమైన భవిష్యత్తు పొందాలని సూచించారు. వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలను నిర్వర్తించిన యూనిట్ 2, యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ నరేష్ లను అభినందించారు. నిబద్ధతతో, ఆలోచన విధానంతో ప్రత్యేక శిబిరానికి విశిష్టమైన పేరును తీసుకువచ్చిన ప్రోగ్రాం ఆఫీసర్లు విద్యార్థులను (ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను) ప్రోత్సహించిన తీరు అమోఘమని కితాబులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ సురేష్, డాక్టర్ అజయ్ కుమార్, సారయ్య, అరుణ, నాగమణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మూలమలుపు నరక ద్వారపు తలుపు!!

- వాహనాలు పల్టీ... ప్రాణాలు గాల్లోకి
- కనీస సోయిలేని హెచ్.కే.ఆర్. అధికారులు
- గంగానగర్ టూ రామగుండం బి పవర్ హౌస్ ఫ్లై ఓవర్ మస్ట్
- సిపిఐ నగర కార్యదర్శి కనకరాజ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 31 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని జీఎం కాలనీ మూలమలుపు నరక ద్వారపు తలుపుగా మారినది అని సిపిఐ నగర కార్యదర్శి కనకరాజ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆ మూల మలుపు వద్ద తరచూ వాహనాలు అదుపుతప్పి రోడ్డుపై పల్టీలు కొడుతుంటే.... ఆ ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలు గాల్లోకి తేలుతున్నాయి అని ఇంతటి నిర్లక్ష్యపు వ్యవస్థపై తీవ్రంగా మండిపడ్డారు సిపిఐ నాయకులు. సోమవారం మూల మలుపు వద్ద అదుపు తప్పిన ప్రదేశాన్ని సందర్శించి ప్రమాదపు వివరాలపై మీడియాతో మాట్లాడారు. కనీస సోయిలేని హెచ్.కే.ఆర్. అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. గంగానగర్ టూ రామగుండం బి పవర్ హౌస్ ఫ్లై ఓవర్ మస్ట్ అని ప్రభుత్వం ఈ దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల టోల్ గేట్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తాళ్లపల్లి మల్లయ్య, ఒదమ్మ, రమేష్ కుమార్ తదితరులు ఈ డిమాండ్ చేశారు.

# నిజాంపేట్ లో ఘనంగా రంజాన్ వేడుకలు



**నిజాంపేట్ మార్చి 31 (వార్తాప్రభ)** : రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈద్గా ప్రాంగణంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చైర్మన్ సయ్యద్ సలీమ్, అధ్యక్షులు ఖాన్, ఉపాధ్యక్షులు ఎండీ అంజద్ ఆహ్వానం మేరకు ప్రత్యేక పార్థనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మామస్ ఫుడ్ కోర్ట్ " ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్



**కుత్బుల్లాపూర్ మార్చి 31 (వార్తాప్రభ)** : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ మంజీరా వాటర్ ట్యాంక్ ఆపోజిట్ భాను ప్రకాష్, కేశవ్ , రాజశేఖర్, హరి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "మామస్ ఫుడ్ కోర్ట్" ను సోమవారం మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నాయకులు కుమార్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం మామాస్ ఫుడ్ కోర్ట్ యజమానులు ముఖ్య అతిధులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ యువత ఉద్యోగాన్వేషణ కాకుండా సొంత వ్యాపారాలు స్థాపించే విధంగా అభివృద్ధి చెందాలని అన్నారు.

## సీనియర్ నాయకులు అన్వర్ షరీఫ్ నివాసం కి కార్పొరేటర్లతో వెళ్ళి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**శేరిలింగంపల్లి,మార్చి 31 (వార్తాప్రభ):** త్యాగం, దయ ,సానుభూ తి ,క్రమశిక్షణ,దానాగుణాలను నేర్పే పవిత్ర రంజాన్ మాసం చివరి రోజు ఈద్ – ఉల్– ఫితర్ సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని అపర్ణ గార్డెనియా లో గల సీనియర్ నాయకులు అన్వర్ షరీఫ్ నివాసంకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి వెళ్లి శాసనసభ్యులు అరిక పూడి గాంధీ పవిత్ర మాస రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు,లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, నాయకులు మారబోయిన రాజు యాదవ్,మిరియాల రాఘవరావు,జనార్దన్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు,వెంకటేష్,చింత కింది రవీందర్ గౌడ్,నరేందర్ బల్లా,మల్లేష్ యాదవ్,మల్లేష్ గౌడ్,మహేందర్ ముదిరాజ్,రాజు యాదవ్,సందీప్ రెడ్డి,యశ్వంత్, రాహుల్ మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి,మార్చి 31 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో ఉగాది వసంతోత్సవాలు మూడవ రోజు సందర్భంగా నాట్య గురువులు శీనయ్య శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. బ్రహ్మాంజలి,ప్రణమామ్యహం, జతిస్వరం,విఘ్నరాజం భజే, దశావతార శబ్దం,జనుత శబ్దం, గణపతి కౌతం,హిందోళం తిల్లాన అంశాలను భవిష్య,ప్రీతిక, వార్షిత,హంసిని,సిద్ధి,మేఘన, శాన్వి,ఈషా కృష్ణ,సాన్విక,గౌరీ, రుషిక,ఇందీవరా,సమీనా,ధ్రువి, జాన్వీ,రిద్ధి,దీప్సిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

రైల్వే స్టేషన్ వద్ద అలయ్ బలయ్ కార్యక్రమం ఏర్పాటు




**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 31** :(వార్తా ప్రభ ప్రతినిధి)కొత్తగూడెం. ఈ ప్రపంచంలో సర్వ మతాల సారాంశం ఒక్కటేనని, సర్వ ధర్మాలు జీవకోటి పరిరక్షణ కోసం తోడ్పాటును అందిస్తాయని అన్నారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అన్ని మత గ్రంథాల సారాంశం, వాటి ధర్మాలు ఒకటేనని తెలిపారు. రంజాన్ మాసంలో నెల రోజులపాటు జిడ్డి ఉపవాస దీక్షల కారణంగా ఎంతో మహత్యం ఉంటుందని వాటి వల్ల మానవాళి ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తారని పేర్కొన్నారు. పేదలను ఆదుకోవడం, దానధర్మాలు చేయడం ఈ మాసం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఊకంటి గోపాల్ రావు, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, కోనేరు పూర్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, నియోజకవర్గ అధ్యక్షులు సత్యనారాయణ సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, ఐఎన్టియూసి కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, కేకే శ్రీను, రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, సుందర్ రాజ్, మసూద్, తలుగు అనిల్, పల్లపు వెంకటేశ్వర్లు, బాల పాసి, యూత్ కాంగ్రెస్ శ్రేణులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేటర్ హమీద్ పటేల్ కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ "రాగం"



**శేరిలింగంపల్లి,మార్చి 31 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల డోయిన్స్ టౌన్షిప్ లో రంజాన్ పండుగను పురస్కరించుకొని కొండపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా వారి స్వగృహంకు వెళ్లి "రంజాన్ ఈద్ ముబారక్" శు భాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...పవిత్ర రంజాన్ పర్వదినాన్ని శాంతి,పరస్పర సహకారం,ఐక్యమత్యంతో జరుపుకోవాలని అన్నారు.ఆ అల్లా అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,మల్లేష్ గౌడ్,శ్రీశైలం,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన రంజాన్ ప్రార్థనలు

**ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి ఎండి. పాషా మియా, టీ.కాలేశా,**





**జవహర్ నగర్, మార్చి,31:(వార్తా ప్రభ)**మేడ్చల్ జిల్లా, కాప్రా మండల స్థానిక జవహర్ నగర్ పరిధిలోగల ఆయా ఈద్గాలలో రంజాన్ ఈద్–ఉల్ –ఫితర్ ప్రార్థనలు ప్రశాంతంగా జరి గాయి. వెంకటేశ్వర కాలనీ లో గల పాత ఈద్గా లో షేక్ అహ్మద్, వికలాం గుల కాలనీ లో గల నయా ఈదుగాలో సయ్యద్ ముబాషీర్ అలియాస్ అబ్బు, ఫయాజ్ ఖాన్, సయ్యద్, ఎండి మౌలానా ఖాద్రి, ఎండి అక్తర్, మున్ను, అంబేద్కర్ నగర్ ఈద్గా లో ఎండి ఉమర్ షరీఫ్, ఎండి నూరుద్దీన్ అలియాస్ అక్రమ్, మల్కారం ఈద్గా లో ఎండి షాబుద్దీన్ అలియాస్ అబ్బు, ఫరానగర్ ఈద్గా లో ఎండి కరమంఖాన్ , అరుంధతి నగర్ ఈద్గా లో షేక్ సుల్తాన్, వైయస్సార్ నగర్ డంపింగ్ యార్డ్ ఈద్గా లో ఎండి జావిద్ ఆధ్వర్యంలో ప్రార్థన జరిగాయి. దేవుడి ఆజ్ఞలను తప్పకుండా అనుసరించాలని శాంతియుతమైన ప్రేమతో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని అల్లాహుతాల అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్థించారు అదేవిధంగా ఈ పై కార్యక్రమాలు ఎలాంటి గందరగోళం లేకుండా ప్రశాంతంగా ప్రార్థన ముగియడానికి సహకరించిన పోలీస్ అధికారులకు జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి ఎం డి పాషామియా టీ కాలేష సోమవారం రోజు పంపిన ఒక పత్రిక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలందరికీ ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎడిటోరియల్

## ఇప్పటి వరకు చంద్రబాబుదే పైచేయి.. నో డౌట్..!

ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబుతో రాజకీయాలు చేయొచ్చు.. కానీ, ఆయన సంపాయించుకున్న రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి గౌరవాన్ని.. రాజకీయాలను మాత్రం వైసీపీ అధినేత జగన్ అందు కుంటారా? అంటే.. కష్టమేనని అంటున్నారు పరిశీలకులు. రాజకీయంగా ఏపీలో చంద్రబాబును అంతో ఇంతో ఢీ కొట్టే ప్రయత్నంవరకు మాత్రమే జగన్ పరిమితం అవుతారని పరిశీలకులు చెబుతున్నారు. కానీ, చంద్రబాబు సంపాయించుకున్న ఇమేజ్‌ను ఆయన ఏమాత్రం చేరుకోలేరని చెబుతున్నారు. తాజాగా జాతీయ ఆంగ్ల మీడియా ఇండియన్ ఎక్స్ ప్రెస్ చేసిన సర్వే, వెలువరించిన నివేదికలో అఖిల భారత స్థాయిలో చంద్రబాబు 14వ స్థానంలో నిలిచారు. ఇదేమంత తేలిక విషయం కాదు. అనేక మంది నాయకులను తోసిపుచ్చి మరీ చంద్రబాబు ఈ స్థాయికి చేరుకున్నారని పత్రిక పేర్కొంది. ఇది.. జగన్‌కు సాధ్యమయ్యే పనికాదని.. పరిశీలకులు చెబుతున్నారు. తాను జైల్లో ఉన్నా.. తన వారిని బలంగా బయటకు తీసుకువచ్చి.. తనకు అనుకూలంగా రాజకీయాలు చేసుకున్న చంద్రబాబు.. కేవలం ఏడాది కాలంలో అధికారంలోకి వచ్చారు.అంతేకాదు.. ఇక, టీడీపీ పని అయిపోయిందని.. బీజేపీతో చేతులు కలపడం కష్టమేనని సంకేతాలు వచ్చి నా ఆయన ఎక్కడా కుంగిపోకుండా.. ఎక్కడ తగ్గాలో అక్కడ తగ్గి.. పార్టీని నిలబెట్టుకున్న తీరును పత్రిక ప్రధానంగా ప్రశంసించింది. ఒకప్పుడు వాజపేయి హయాంలో చంద్రబాబుపేరు జాతీయస్థాయిలో వినిపించింది. ఇప్పుడు అంతకుమించి వినిపిస్తున్నట్టు పత్రిక పేర్కొనడం గమనార్హం. పైగా ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఎక్కడా ఒక్క మచ్చ కూడా లేకపోవడం మరింత విశేషమని పేర్కొంది.అంతర్జాతీయంగా కూడా.. చంద్రబాబు ఇమేజ్‌ను ఎవరూ చేరుకునే పరిస్థితి లేదని పరిశీలకులు చెబుతు న్నారు. ఆర్బీఐ సహా.. ప్రపంచ బ్యాంకుల వద్ద చంద్రబాబు పేరు చెబితే.. ఠక్కున గుర్తించే పరిస్థితి ఉందని.. కానీ, ఈ తరహా గుర్తింపు జగన్‌కు ఏమాత్రం లేదని అంటున్నారు. అయితే.. రాష్ట్రం వరకు చూసుకుంటే మాత్రం చంద్రబాబుతో రాజకీయంగా మాత్రమే జగన్ తలపడే అవకాశంఉందని చెబుతున్నారు. అదికూడావిజన్, అభివృద్ధి, సంపద సృష్టి వంటివాటివిషయంలో చంద్రబాబుదే ఇప్పటి వరకు పైచేయిగా ఉందని అంటున్నారు.

## రావి అధ్వర్యంలో ఘనంగా గిరినాయుడు జన్మదిన వేడుకలు






**చేజర్ల మార్చి 31 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు ఈ రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా చేజర్ల మండల కేంద్రంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ సెక్రటరీ రావి పెంచలరెడ్డి మండల టీడీపీ అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి మండల ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ సిరాజుద్దీన్ సోమశిల దక్షిణ కాలువ చైర్మన్ రావి ప్రసాద్ రెడ్డి మండల తెలుగుయువత నాయకులు రావి కృష్ణారెడ్డి చేజర్ల పెద్దచెరువు చైర్మన్ అరవ గోపిరెడ్డి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేసిన తాళ్లూరి లలితమ్మ**



**చేజర్ల మార్చి 31 (వార్తా ప్రభ)** విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కిమ్స్ ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు తల్లి తాళ్లూరి లలితమ్మ పేర్కొన్నారు. తమ కుమారుడు గిరి నాయుడు 56వ పుట్టినరోజు సోమవారం జరుపుకుంటున్న సందర్భంగా సొంత గ్రామమైన మాముడూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉడతా హజరత్తయ్య యాదవ్ పాల్గొని విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసారు. ఈ కార్యక్రమంలో మాముడూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ నగరాల సంఘం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

**గొల్లపూడి ఎంపీటీసీ కొరగంజి సత్యనారాయణ కు ఘన సత్కారం**



**విజయవాడ పశ్చిమ మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉగాది పండగ సందర్భంగా శ్రీ నగరాల సంఘం ఆంధ్రప్రదేశ్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరాల కులస్తులందరికీ నూతన కార్యవర్గం పరిచయ వేదిక. ఉగాది పంచాంగ కార్యక్రమం సందర్భంగా రాష్ట్రంలో ఉన్న నగరాల కులస్తుల్లో ఆయా రంగాల్లో నిష్ణానితులైన పలువురకి సత్కారాలు చేశారు. లాయర్లకు"డాక్టర్లకు""""కళాకారులకు"రాజకీయ ప్రముఖులకు""""నగరాల కులస్తుల పెద్దలకు"""""వాళ్ల సేవలను గుర్తించి""""ఉగాది రోజున సన్మానంకార్యక్రమం ఏర్పాటుచేశారు.""తెలుగువారి తొలి పండగ ఉగాది రోజున వైఎస్ఆర్ కాలనీలో రాజకీయంలో గొల్లపూడి ఎంపీటీసీగా ఉన్న కొరగంజి సత్యనారాయణ కూడా సన్మానితుల్లో వున్నారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మా నగరాల కులస్తుల శ్రీ నగరాల సంఘం ఆంధ్ర ప్రదేశ్ వారు ఉగాది రోజు తనను ఆహ్వానించి విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి"".. బిజెపి పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు. అడ్డూరి శ్రీరామ్"" మరియు నగరాల కులస్తుల పెద్దల సమక్షంలో సన్మానించినందుకు శ్రీ నగరాల సంఘం ఆంధ్రప్రదేశ్ వారికి సత్యనారాయణ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గతంలో ఉన్న కమిటీ వాళ్లకు మరియు నూతనంగా వచ్చిన కార్యవర్గం అధ్యక్షులకు సభ్యులందరి కీ సత్యనారాయణ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పంచాంగ శ్రవణం

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి**






**విజయవాడ పశ్చిమ మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విశ్వా వసు నామ సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సూర్యారావుపేటలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పంచాంగ శ్రవణం చేశారు. మార్తి శివరామకృష్ణ శర్మ పంచాంగ శ్రవణం చేసిన ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ(సుజనా చౌదరి) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజాది కార్యక్రమాలు నిర్వహించి నాయకులకు, కార్యకర్తలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో అంకితభావంతో పనిచేసిన విశిష్ట వ్యక్తులకు ఉగాది పురస్కారాలు అందజేశారు. **ప్రజలందరూ ఆర్థిక ప్రగతి సాధించాలి**ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించిన పశ్చిమ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలను అందిస్తానన్నారు ప్రజలందరూ ఆర్థిక ప్రగతి సాధించాలని ఆరోగ్యంగా ఉండాలని సుజనా చౌదరి ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి, 20 సూత్రాల చైర్మన్ దినకర్, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ, ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ,అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ, ముప్పల సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ



**విజయవాడ పశ్చిమ మార్చి 31: (వార్తా ప్రభ ప్రాతినిధి)**రంజాన్ సందర్భంగా స్థానిక 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం జరిగిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం మైనారిటీ నాయకులు మహమ్మద్ ఫతావుల్లా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు తెలుగుదేశం అండదండగా నిలిచిందని చెప్పారు. పశ్చిమ శాసనసభ్యులు వై సుజనా చౌదరి ఆధ్వర్యంలోని సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీలకు ఎనిమిది వేల రంజాన్ తోఫా కిట్లను అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతోందని చెప్పారు. కార్యక్రమంలో పేరాబత్తుల రమణ మాట్లాడుతూ తమ 48వ డివిజన్లో 120 ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేయడం జరిగిందన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో 48వ డివిజన్లో పార్లమెంట్ సభ్యులు చేసిన కేశినేని శివనాద్ చిన్నికి, పశ్చిమ ఎమ్మెల్యే వై సుజనా చౌదరికి అత్యధిక మెజారిటీని తీసుకురావడం జరిగిందన్నారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సుజనా ఫౌండేషన్ తరపున పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అవ్వారు బుల్లబ్బాయి, దేవిన హరిప్రసాద్, పైలా సురేష్, 48వ డివిజన్ తెలుగుదేశం నాయకులు అక్బర్, నాగూర్ ,ఎస్కే ఖాజా, ఎస్కే సుభాని, ఎస్.కె సలీం ఎస్కే నూర్మి ,ఉప్పాడి రాము, నేర్జీ పోలయ్య , నేర్జీ రామారావు, ఎం. రామకృష్ణ, వి. చిన్నా, ఎం. రమేష్, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా ముగిసిన ఉపవాస దీక్షలు.



**మచిలిపట్నం మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు పవిత్రంగా 30 రోజులు ఉపవాస దీక్షను పాటిస్తారు. ఈ ఉపవాస దీక్ష తెల్లవారకముందు 4.50 గంటలకు మొదలై సాయంత్రం 6:20 గంటలకు పూర్తవుతుంది దాదాపు 14 గంటలు కొనసాగే ఈ కఠోర ఉపవాస దీక్షలో మంచినీరు సైతం తాగకుండా లాలాజలం కూడా మింగకుండా పదార్థాలు ఏవి ముట్టకుండా పవిత్రంగా ఉపవాస దీక్షను కొనసాగిస్తారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు ధనికునికి కూడా ఆకలి బాధ తెలియపరచడం కోసం ఈ ఉపవాస దీక్షను అల్లాహ్ ఆదేశించారని చెప్పారు కేవలం ఆహారాన్ని మానేసి కడుపును మాడ్చడం మాత్రమే కాదు చెడు చూడకూడదు,చెడు వినకూడదు, చెడు చేయకూడదు అంటే ఉపవాసం అనేది కడుపుకి మాత్రమే కాదు కళ్ళకు చెవులకు చేతులకు కాళ్లకు శరీరంలోని ప్రతి అవయవానికి కూడా చెడు చేయకూడదనే ఉద్దేశంతో నిర్ణయించడమైనది అన్నారు అలాగే రంజాన్ మాసంలో ఎంత పవిత్రంగా ఉంటారో అలాగే రంజాన్ అనంతరం కూడా అదే పవిత్రతతో జీవితాన్ని కొనసాగించమని సారాంశం రంజాన్ కేవలం ఒక రిహార్సిల్ పీరియడ్ మాత్రమే అని అన్నారు. ప్రతి ముస్లిం ఐదు పూట్ల నమాజు చేయాలని అలాగే సంవత్సరంలో అతను సంపాదించిన ఆదాయంలో రెండున్నర శాతం పేదలకు, అనాధలకు, వితంతువులకు పంచిపెట్టాలని అన్నారు. దీని ద్వారా ధనం ఒకచోట నుండి మరోచోటకు బదిలీ అయి పేదవాడు ధనికుడిగా మారే అవకాశం ఉందని అన్నారు. ఇరుగుపొరుగు వారికి ఏ మతానికి సంబంధించిన వారైనా సరే కానుకలు ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలని అప్పుడు సమాజంలో ప్రేమ,సహనం, సమానత్వం ఏర్పడతాయని అన్నారు. మచిలీపట్నం చారిత్రక ఈద్గా మైదానంలో ప్రతి సంవత్సరం వేలాదిగా ముస్లిం సోదరులు హాజరై చిన్న పెద్ద తేడా లేకుండా నమాజ్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ప్రపంచశాంతికై ప్రార్థనలు చేస్తారని అన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టంపై నిరసనగా చేతికి నల్ల రిబ్బన్ తో ప్రదర్శన





**విజయవాడ పశ్చిమ మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా చిట్టినగర్ మోతీ మసీద్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో వక్ఫ్ సవరణ చట్టంకు నిరసన తెలుపుతూ చేతికి నల్ల రిబ్బన్ కట్టుకొని వైఎస్సార్సీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ తన మద్దతు తెలిపారు. సోమవారం ఉదయం చిట్టినగర్ మోతీ మజీద్ లోప్రత్యేక ప్రార్థనల అనంతరం ఇమామ్ ని కలిసి మహేష్ వారి ఆశీస్సులు తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ భగవంతుడు అల్లాహ్ ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కరిముల్లా , షేక్ ఎజాస్ (పండు), జిలాని, పిల్లా రవి, ప్రశాంత్, చిన్నారావు, సోమి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా హెచ్ ఓ కన్వెన్షన్ లో ప్రార్థనలు





**విజయవాడ పశ్చిమ మార్చి 31 : (వార్తా ప్రభ ప్రతినిధి)**రంజాన్ సందర్భంగా భవానిపురం ఊర్మిళా నగర్ వద్ద ఉన్న హెచ్ ఓ కన్వెన్షన్ లో వందలాది మంది ముస్లిం సోదరులు రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఉమర్ ఫారుక్ సిద్ధిక్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ సందేశాన్ని వివరించారు. ప్రపంచ మానవాళి శాంతి సౌఖ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ప్రార్థనలు నిర్వహించడం జరిగిందన్నారు. బిజెపి రాష్ట్ర మైనారిటీ విభాగం అధ్యక్షులు ఎస్ కె. బాజీ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా రంజాన్ పండుగను ప్రజలంతా జరుపుకుంటున్నారని చెప్పారు. ప్రతిఏటా హెచ్ ఓ కన్వెన్షన్ లో రంజాన్ ప్రార్థనలు నిర్వహిస్తున్నందుకు కన్వెన్షన్ అధినేత దుర్బేసుల హుస్సేన్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో దుర్బేసుల హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఏటా తమ హెచ్ ఓ కన్వెన్షన్ లో రంజాన్ ప్రార్థనలు నిర్వహిస్తుండటం తమకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు మున్నా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులకు దుర్బేసుల ఖాసిం సోదరుల ఆధ్వర్యంలో పాయసంను పంపిణీ చేశారు.

## తెలుగు నూతన సంవత్సరాది ఉగాది అందరికీ మంచి మార్గం చూపించాలి

**విశ్రాంత ఏ ఎస్ ఐ డాక్టర్ అన్నాబత్తుల శరబందిరావు**




**విజయవాడ పశ్చిమ మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగు నూతన సంవత్సరాది ఉగాది అందరికీ మంచి మార్గం చూపించాలని విశ్రాంత ఏ ఎస్ ఐ డాక్టర్ అన్నాబత్తుల శరాబందిరావు ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ సేవా భావాలు నరనరాన జీర్ణించుకొన్న ఆయన సామాజిక సేవా మార్గంలో డాక్టరేట్ కూడా పొందారు. ఐతే ఉగాది పండుగ రోజు సామాజిక సేవలో తనదైన శైలిలో పేదలకి సైకిళ్లు, గ్రైండర్లు, కుట్టు మిషన్లు సైకిళ్లు, కాళ్ళు లేని వాళ్ళకి కృత్రిమ కాలు ఉచితంగా అందించారు. సత్యనారాయణపురంలో ఓ ప్రైవేటు ఫక్షన్ హాల్లో ఆదివారం జరిగిన ఈ సేవా కార్యక్రమాల్లో లయన్స్ గవర్నర్ గద్దె శేషగిరి రావు ఆధ్వర్యంలో లైన్ డాక్టర్. ఏ శరాబంది రావు కుట్టుమిషన్లు . సైకిళ్లు గ్రైండర్లు ఇవ్వడం పట్ల లబ్ధిదారులు శరబందిరావు దాన గుణానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టు,ప్రముఖ రచయిత అన్నవరపు బ్రహ్మయ్య కి రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం



**విజయవాడ పశ్చిమ మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సంస్కృతిక శాఖ-దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో జరిగిన ఉగాది వేడుకల సందర్భంగా సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్యకు ఉగాది పురస్కారం లభించింది. ఆదివారం ఉదయం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన వేడుకలలో ఈ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేశారు. అన్నవరపు బ్రహ్మయ్య దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా పత్రికా రంగంలో వివిధ హెూదాలో పని చేయడమే కాకుండా 12 గ్రంథాలను రచించారు. అనేక గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ ఎస్కే జోషి రాసిన ఎకో టి కాలింగ్ అనే ఇంగ్లీష్ పుస్తకాన్ని సుపరిపాలన పేరుతో తెలుగులోకి అనువాదం చేశారు. వీరికి గతంలో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ వారి కీర్తి పురస్కారం, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు విశిష్ట సేవా పురస్కారం, తెలుగు మరియు సాంస్కృత అకాడమీ మాతృభాషా దినోత్సవం తెలుగు పురస్కారం వంటి అనేక అవార్డులు పురస్కారాలు అందుకున్నారు.

# క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్

## వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

**విజయవాడ పశ్చిమ మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ అని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పలువురు మత పెద్దలు ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో సోమవారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. మైనారిటీ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని పేర్కొన్నారు. సర్వమతాల సారాంశం ఒక్కటేనని.. ఉపవాస దీక్షలు, ఆరాధన ప్రార్థనలు, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

**మైనారిటీలతో వైసీపీకి బలమైన అనుబంధం**మైనారిటీలతో వైసీపీకి బలమైన అనుబంధం ఉన్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. దేశంలోనే మైనార్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యమిస్తూ.. గత ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్ వారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పుకొచ్చారు. మైనార్టీల అభ్యున్నతికై ఆనాడు దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అమలు చేసిన 4 శాతం రిజర్వేషన్ తో ఈ రోజున రాష్ట్రంలో ముస్లిలందరూ విద్య, వైద్య రంగాల్లో రాణించి డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారని చెప్పారు. మరలా 2019 లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మైనార్టీ యువతకు పెద్దఎత్తున అవకాశాలు కల్పించినట్లు వివరించారు. ప్రత్యేక నిధులు కేటాయించి ఉర్దూ పాఠశాలలను అభివృద్ధి చేసినట్లు గుర్తుచేశారు.



2014-19 మధ్య తెలుగుదేశం ఐదేళ్ల పాలనలో మైనార్టీ సంక్షేమం కోసం ఖర్చుచేసింది కేవలం రూ. 2,665 కోట్లు మాత్రమేనని. వైసీపీ ప్రభుత్వం వచ్చాక డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా అక్షరాలా రూ. 23,176 కోట్ల మేర లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. ఆనాడు మైనార్టీలకు మంత్రి పదవి ఇవ్వడానికి కూడా చంద్రబాబుకు మనసు రాలేదని.. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏకంగా డిప్యూటీ సీఎం హోదా ఇచ్చి గౌరవించుకోవడం జరిగిందన్నారు. ముస్లిం మైనార్టీలకు సంబంధించిన సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించడం జరిగిందన్నారు. ఇమామ్‌లు, మౌజమ్‌లకు ఇచ్చే గౌరవ భృతిని గత చంద్రబాబు ప్రభుత్వం పక్కనపెడితే.. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ బకాయిలు చెల్లించడమేకాక పెంచిన గౌరవ భృతిని అందించిందన్నారు. ఉర్దూ భాషకు గుర్తింపు తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ వల్ల ఏపీ నుంచి తొలిసారిగా హజ్ యాత్ర ప్రారంభమైందని మాట్లాడారు. అలాగే వైఎస్సార్ షాదీ తోఫా ద్వారా మైనార్టీ కుటుంబాలలో వివాహానికి ప్రభుత్వం నుంచి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక గత వైసీపీ ప్రభుత్వ పథకాలను రద్దు చేసి.. మైనారిటీలకు తీరని ద్రోహం చేస్తోందన్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదినం సందర్భంగా ఎం.ఎస్ బేగ్ ను సత్కరించిన పేరాబత్తుల రమణ



**విజయవాడ పశ్చిమ మార్చి 31: (వార్తా ప్రభ ప్రతినిధి)**రంజాన్ పండుగ సందర్భంగా తెలుగుదేశం రాష్ట్ర మైనారిటీ నాయకులు ఎం.ఎస్ బేగ్ ను 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ శాలువాతో సత్కరించారు. సోమవారం వించిపేట లోని బేగ్ కార్యాలయంలో ఆయనను రమణ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బేగ్ నకు రమణ తదితరులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వీధి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గణప రాము, 48వ డివిజన్ తెలుగుదేశం నాయకులు బోయెల్ల కృష్ణ, మల్లిరెడ్డి రామకృష్ణ, మాగం రమేష్, నేర్ల రామారావు ,రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై అత్యంత వైభవంగా పుష్పార్చన





**విజయవాడ పశ్చిమ మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వసంత నవరాత్రులు పురస్కరించుకొని – శ్రీ కనకదుర్గమ్మ వారికి సోమవారం కనకాంబరాలు ,గులాబీ పూల తో ప్రత్యేక పుష్పార్చన వైభవం గా జరిగింది.. నూతనంగా నిర్మించిన పూజా మండపం ( నటరాజ స్వామి ఆలయ ప్రాంగణం)లో ఉదయం 9 గంటల నుండి పుష్పార్చన ప్రారంభమైంది. ప్రధాన ఆలయం నుండి పుష్పాలతో అర్చకులు, అధికారులు పుష్ప అర్చన ప్రాంగణంకి బుట్టలతో పుష్పాలు తీసుకొని విచ్చేసిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఎమ్మెల్యే ఉగ్ర , ఎరిక్షన్ తో కలసి దివాకరపురం లో ఏర్పాట్లను పర్యవేక్షించిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి మార్చి 31 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పిసి పల్లి మండలంలోని దివాకరపురం లో ఈనెల రెండవ తేదీ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కృషితో మంత్రివర్యులు నారా లోకేష్, రిలయన్స్ సంస్థల ఎనర్జీ విభాగం అధ్యక్షులు అనంత్ అంబానీ దివాకరపురానికి రానున్న సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఉదయగిరి టిడిపి సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు సభా స్థలిలో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వై పాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తో కలిసి పర్యవేక్షించారు. రిలయెన్స్ బయోగ్యాస్ ప్లాంటు కనిగిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో ఐదేళ్లలో 11వేల మెట్రి టన్నుల సిబిజిని ఉత్పత్తి చేసేందుకు సంకల్పంతో ఉన్నానని, మూడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని రిలయన్స్ సంస్థ స్పష్టం చేసిందని, అందులో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గ పరిధిలో బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్యులు లోకేష్ తో కలిసి అనంత్ అంబానీ శంకుస్థాపన చేయడం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గం కోసం చేస్తున్న కృషి అభినందనీయమని నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు. పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, సి ఎస్ పురం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంగయ్య, వెంకటాద్రి,తోడేటి గోపి, బొబ్బురి రమేష్ , మన్నేపల్లి శ్రీను, ప్రముఖ బిల్డర్ శ్రీనివాస వర్మ,యరసింగ్ రాయుడు, మట్లె రాహుల్ యాదవ్, పలువురు అధికారులు, కనిగిరి నియోజకవర్గం టిడిపి నాయకులు తదితరులు వారి వెంట ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్



**ఇబ్రహీంపట్నం, మార్చి 31(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇబ్రహీంపట్నం మండలం మరియు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ముస్లింల అతి పెద్ద పండుగ ఈద్-ఉల్-ఫితర్ ను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. నిన్న సాయంత్రం నెల పొడుపు కనిపించడంతో ఉపవాస దీక్షలు ముగిశాయి. 29 రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం చంద్రుని దర్శనంతో సోమవారం నాడు రంజాన్ పండగ జరుపుకున్నారు. ఉదయం నుండే మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. పండగ సందర్భంగా పేదవారికి దానధర్మాలు చేశారు. పశ్చిమ ఇబ్రహీంపట్నం మసీదు లో జరిగిన ప్రార్థనలో మత గురువు మహమ్మద్ కౌనో రజా రంజాన్ విశిష్టతను తెలుపుతూ శాంతి సందేశాన్ని ఇచ్చారు.ప్రపంచ మానవాళి శాంతి సౌఖ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ప్రార్థనలు నిర్వహించడం జరిగిందన్నారు. రంజాన్ సందర్భంగా మసీదులను ముస్తాబు చేశారు.

# ప్రపంచ భాషలలో తెలుగు భాషదే అగ్రస్థానం... జాతీయ రచయిత కళారత్న విహారి....



**మచిలిపట్నం మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్ర సారస్వత సమితి మరియు తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ల సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది పురస్కరించుకుని 'తెలుగుబి పద్యం పాట కవిత : చదువుదాం విందాం ఆస్వాదిద్దాం' అనే సాహిత్య కార్యక్రమం మచిలీపట్నం బాలాజీ విద్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్ర సారస్వత సమితి వ్యవస్థాపకులలో ఒకరు అయిన నేటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళారత్న అవార్డు గ్రహీత జాతీయ రచయిత శ్రీ విహారి మాట్లడుతూ ఎన్నో అంశాలలో ప్రపంచ భాషలలో తెలుగు భాషదే అగ్రస్థానం అన్నారు. ఆంధ్ర సారస్వత సమితి పుట్టుపూర్వోత్తరాలను సమితి భాషకు చేసిన సేవలను సభ్యులకు తెలియజేశారు. ఆత్మీయులను కలుసుకోవడం, ముచ్చటించటం జాతీయస్థాయి వేదికలలో మాట్లాడినప్పుడు వచ్చే ఆనందం కన్నా మిన్నయని అన్నారు. అతి చిన్న స్థాయి నుంచి ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని నిలబడి సారస్వతానికి 60 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆంధ్ర సారస్వత సమితి అంతర్జాతీయ గుర్తింపు పొందిన సంస్థయని తెలియజేశారు. ఆంధ్ర సారస్వత సమితి అధ్యక్షులు శ్రీ కొమరగిరి చంద్రశేఖర్ అధ్యక్షతన, ప్రముఖ న్యాయవాది సాహితీమిత్రులు అధ్యక్షులు ఆంధ్ర సారస్వత సమితి ఉపాధ్యక్షులు అయిన శ్రీ లంకిశెట్టి బాలాజీ నిర్వహణ సారధ్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమ తొలి పలుకులలో అధ్యక్షులు శ్రీ కొమరగిరి చంద్రశేఖర్ మాట్లాడుతూ చిన్నగా అనుకున్న నేటి సభ ఉన్నతమైన సభగా చాలా బరువైన సభగా మారిందని ముగ్గురు కళారత్న పురస్కార గ్రహీతలు ఈ కార్యక్రమానికి రావడం మా రెండు సంస్థలకు అత్యంత ఆనందాన్నిచ్చిందన్నారు. ప్రముఖ విద్యావేత్త శ్రీ దిట్టకవి వెంకటేశ్వరరావు కళారత్న పురస్కార గ్రహీతలను సభా నిర్వాహకులను తెలుగు పుస్తకంలోని పద్యాలను గానం చేసి సభ్యులను అలరించిన తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య సహాధ్యక్షులు ప్రముఖ హరికథా భాగవతార్ మడమల రాంబాబు గారిని అభినందించారు. సాహిత్య రంగంలో మచిలీపట్నం అందే అగ్రస్థానం అని ఎందరో కవులు రచయితలు మచిలీపట్నం నుండి జాతీయస్థాయికి ఏదిగారని అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హంస బి కళారత్న పురస్కార గ్రహీత శ్రీ గుత్తికొండ సుబ్బారావు మాట్లాడుతూ పురస్కారం అందుకున్న తర్వాత తాను హాజరైన తొలిసభయిదియని ఆనందాన్ని వ్యక్తం చేశారు. సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలకు యువత హాజరయ్యేలా చూడాలని సంస్కృతిని అందిపుచ్చుకునే, అభివృద్ధి చేసే తరం రావాలని ఆకాంక్షించారు. 50 సంవత్సరాల క్రితం విహారి గారు అధ్యక్షుడిగా ఉండగా తాను కార్యదర్శిగా నిర్వహించిన కార్యక్రమాలను జ్ఞాపకం చేసుకుంటూ నేను కళారత్న పొందటం కాదు గురువుగారైన విహారి గారితో కలిసి కళారత్న పొందటం మహదానందంగా ఉందన్నారు యువకవి డి శ్రీహరి, డా.ఓలేటి ఉమా సరస్వతి, కారుమూరి రాజేంద్రప్రసాద్, మేడిశెట్టి యోగేశ్వరరావు, గురజాడ రాజరాజేశ్వరి తదితరులు తెలుగుపై స్వీయ కవితలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో త్రిమూర్తులుగా భాసిల్లిన కళారత్న పురస్కార గ్రహీతలను, కార్యక్రమంలో సందేశముల మధ్య మధ్యలో తన గానంతో అలరించిన మడమల రాంబాబు గారిని ఇరు సంస్థలూ ఘనంగా సత్కరించాయి. కవులకు జ్ఞాపికలు అందజేయడం జరిగింది. ఆంధ్ర సారస్వత సమితి కార్యదర్శి అప్పినేడి పోతురాజు వందన సమర్పణతో ముగిసిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సంఘ సేవకులు కరెడ్ల సుశీల, వై ఎన్ వి సురేష్ బాబు, లంక రాజేష్, వెనిగళ్ళ మహేశ్వరరావు, ఉమ్మిటి విద్యాధర్, శివాజీ గణేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

## ముస్లిం సోదరులకు అక్కల గాంధీ రంజాన్ శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం మార్చి 31(వార్తా ప్రభ ప్రతినిధి):**పవిత్రతకు మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అక్కల గాంధీ అన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లీమ్ సోదరల ఈద్గా పవిత్ర ప్రాంగణానికి ఈద్ నమాజ్ లో పాల్గొన్నారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయి తినిపించి పేరు పేరునా పలకరించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్, కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి నాని,రాగాల నాని, అడపా శివ, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ కు జోగి అభినందనలు



**ఇబ్రహీంపట్నం, మార్చి 31(వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షులుగా నియామకం అయిన సందీపము రాజేష్ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ జోగి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. కొండపల్లి మున్సిపాలిటీ నాయకులతో కలిసారు. ఈ సందర్భంగా జోగి సందిపాము రాజేష్ కు అభినందనలు తెలిపారు. రాజేష్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కు,జోగి రమేష్ కి ధన్యవాదాలు తెలిపారు. తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని, బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని పార్టీ బలోపేతనికి తన వంతు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు అవ్వారు బుల్లబ్బాయి ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ



**విజయవాడ పశ్చిమ మార్చి 31: (వార్తా ప్రభ ప్రతినిధి)**రంజాన్ సందర్భంగా బిజెపి ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. సోమవారం ఉదయం 46 డివిజన్ ఫైర్ స్టేషన్ ఎదురుగా ఉన్న అప్పికట్ల జోసెఫ్ వీధిలో ఉన్న బుల్లబ్బాయి స్వగృహం వద్ద రంజాన్ తోఫాను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో దేశంలో ప్రజా రంజక పరిపాలన సాగుతోందని చెప్పారు. అలాగే రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి నాయకత్వంలో రాష్ట్రం పురోగమిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అవ్వారు బుల్లబ్బాయి మాట్లాడుతూ రంజాన్ పండుగను పేద ముస్లిం సోదరులు సైతం ఆనందంగా జరుపుకోవాలని ఉద్దేశంతో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాము రంజాన్ తోఫాను ముస్లిం సోదరులకు అందజేయడం జరిగిందన్నారు. పశ్చిమ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సుజనా చౌదరి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఉమాకాంత్, మండల అధ్యక్షులు దేవిన హరిప్రసాద్ ,కార్యదర్శి మరడాన జోజి బాబు , షాహిర, సుమయ్య, నమ్మి భాను ప్రకాష్ యాదవ్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన విజ్ఞాన చిహ్నం ఉగాది







**విజయవాడ పశ్చిమ మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేల సంవత్సరాల క్రితమే సమున్నతమైన వైజ్ఞానిక దృష్టితో కాలాన్ని సూక్ష్మ విభజన చేసి, మానవ జీవిత ప్రగతికి బాటలు వేసిన పండుగ ఉగాది అని పలువురు వక్తలు అన్నారు. సంస్కార భారతి, సుమధుర కళానికేతన్ సంయుక్త నిర్వహణలో సోమవారం కే బీ ఎన్ కాలేజీలో ఉగాది ఉత్సవం, కవితల పోటీల బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సి బి ఆర్ స్పోర్ట్స్ అకాడమీ అధినేత చలసాని బలరామయ్య మాట్లాడుతూ తెలుగు వారి ప్రతి పండుగలో ఎంతో విజ్ఞానం దాగి ఉందన్నారు. విశ్వహిందూ పరిషత్ కోశాధ్యక్షులు వి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సుసమాజ సాధన కోసం నిర్దిష్ట లక్ష్యంతో కలిసి నడవాల్సిన అవసరం ఉందన్నారు. వేద హాస్పిటల్స్ అధినేత డాక్టర్ వై.శేషసాయి మాట్లాడుతూ యువత మన ప్రాచీన సంప్రదాయాలు తెలుసుకుని ఆచరించాలన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపు ఇచ్చారు. సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి దుర్భ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజ సంఘటనకు భాష ప్రధాన వేదిక అని, సరళమైన కవితల రూపంలో ఉత్సవ శోభను వర్ణిస్తూ జాతీయ స్థాయిలో జరిపిన పోటీలో 200 మందికి పైగా పాల్గొన్నారని తెలిపారు. పోటీ విజేతలకు బహుమతి ప్రదానంతో పాటు వివిధ రంగాలలో విశేష కృషి చేసిన లబ్ధ ప్రతిష్టులకు పురస్కారాలు అందజేసారు. సంస్కార భారతి అధ్యక్షుడు డాక్టర్ పివిఎన్ కృష్ణ, సాహిత్య సంయోజకులు ఎన్.నర సింహారావు పాల్గొన్నారు. ఉదయం ప్రముఖ చిత్రకారుడు అల్లు రాంబాబు ఆధ్యర్యంలో స్వాతంత్ర్యోద్యమం నేపథ్యంలో 30 మంది జాతీయ చిత్ర కారులు వేసిన చిత్రాలతో చిత్ర ప్రదర్శన నిర్వహించారు. రంగస్థల ప్రముఖులు చేగొండి సత్యనారాయణ, మోడి ఆంజనేయులు, సాహితీవేత్త ఆర్. జితేంద్ర కుమార్, నాట్యాచార్యులు ఏ సంతోష్, సంగీత కళాకారులు బి. విద్యాసాగర్ లను ఉగాది పురస్కారంతో సత్కరించారు. సంస్కార భారతి కళాకారులు సత్యభామ, నాయకురాలు నాగమ్మ ఏకపాత్రాభినయం, పలు భరత నాట్యాంశాలు ప్రదర్శించారు.

## గిరినాయుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉడత హాజరత్తయ్య



**చేజర్ల మార్చి 31 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరు గిరి నాయుడు ఈ రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా ఆయన నివాసంలో గొల్లపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి 24 ఎల్ కాలువ అధ్యక్షులు ఉడతా హాజరత్తయ్య మర్యాద పూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ కార్యకర్తలకు నేనున్నాను అంటూ పిలిచిన పలికే నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి గిరినాయుడు అని కొనియాడారు. అలాగే ఎవరికైనా సమస్య ఉందని వస్తే ఆ సమస్యకు పరిష్కారం చూపి పంపిస్తారనే నమ్మకం ఆయన పై ఉందని ఉడత హాజరత్తయ్య పేర్కొన్నారు. ఈ సంధర్భంగా గొల్లపల్లి గ్రామ టిడిపి యువ నాయకులు ఉడత బాబు మర్యాద పూర్వకంగా గిరినాయుడుని కలిసి పుష్పగుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## బలుసుపాడు రోడ్డులో చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ వెంకటేశ్వర్లు

**జగ్గయ్యపేట మార్చి 31 (వార్తప్రభ)**పట్టణ పరిధిలోని బలుసుపాడు రోడ్డులో గల మహాలక్ష్మి ఫైర్ వర్క్స్ దీపావళి మందుల షాప్ ఎదురుగా జక్కులూరి సురేష్ బాబు, కనపర్తి సత్యంబాబు, మార్కపుడి బాబు, సుభాష్, ప్రభాకర్, రమేష్ బాబు తదితరులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఉదయం జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజుతో కలిసి ప్రారంభించారు. వేసవికాలం పూర్తయ్యే వరకు ఈ చలివేంద్రం కొనసాగించాలని సూచించారు.

## శ్రీ రంగనాథ స్వామి ఆలయ లో ఎమ్మెల్యే గాంధీ, బిజెపి ఇన్చార్జ్ రవికుమార్ ల ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,మార్చి 31 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి గ్రామం లో గల శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఉగాది ఉత్సవాలలో పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి.గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉగాది ఉత్సవాలలో భక్తులు, నాయకులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని,భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ విశ్వవసు నామ సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.మీ బిడ్డగా ఇప్పటికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గొప్పగా ఆశీర్వదించారు రాబోవు రోజుల్లో కూడా ఇలానే మీ అందరి ఆశీర్వాదం అందించాలని కోరుకుంటున్నానన్నారు.అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.ప్రకృతి తనను తను మార్చుకుంటూ,జీవితంలో మనకు ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ నూతన ఉత్తేజంతో మనం ముందుకు సాగాలని సూచించేదే ఉగాది పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,పలువురు ప్రముఖులు, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,బీజేపీ శ్రేణులు, భక్తులు,గోపనపల్లి గ్రామం వాసులు,మహిళలు,పిల్లలు,స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఛత్తీస్ ఘడ్ లో నక్సలైట్లపై జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్లు నిలిపివేయాలి

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల ఐలయ్య



**తొర్రూర్ మార్చి 31(వార్తా ప్రభ)**ఛత్తీస్ ఘడ్ లో నక్సలైట్లపై జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల ఐలయ్య అన్నారు.ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలంటూ హైదరాబాదులో ఏప్రిల్ 8న జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం అమ్మపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూచత్తీస్ ఘడ్ లో ఆదివాసులపై ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని,నక్సలైట్లపై బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో . భాగంగా ఏప్రిల్ 8న హైదరాబాద్ ధర్నా చౌక్ ఇందిరా పార్క్ దగ్గర జరుగు ప్రజాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. జెల్ జంగిల్ జమీన్ హమారా హోయ్ అంటూ అడవిని అడవిలోని సహజ సంపదను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచత పోరాటంపై క్రూర మరణకాండను బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ హమీషాల, అప్రజాస్వామిక విధానాలను, అన్ని వర్గాల ప్రజలు ప్రతిఘటించాలని ఆయన కోరారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు రాజ్యాంగ వ్యతిరేక విధానాల్ని అవలంబిస్తూ, ప్రశ్నించే హక్కును కాలరాస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, భారత రాజ్యాంగాన్ని, మార్చాలని కుట్రతో, ఇలాంటి దమన కాండ కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆదివాసీలు జీవిస్తున్న అటవీ ప్రాంతాల్లో చట్టాలకు విరుద్ధంగా పనిచేస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ పాలన కొనసాగిస్తున్నారని,ఆదివాసీల సంపద అయిన అడవి పై కార్పొరేట్ శక్తుల కన్ను పడి ఆదివాసీల కాళ్ళ కింద ఉన్న 83 రకాల ఖనిజ సంపద ను దోచుకోవడం కోసం వారికి అడ్డుస్తున్న ఆదివాసీలను ఆదివాసుల కోసం పోరాడే వారిని ప్రశ్నించే వారిని క్రూర నిర్బంధంతో ఎన్కౌంటర్లు చేస్తూ హతమారుస్తున్నారని ఆయన తెలిపారు. ఆదివాసీల హక్కు అయినా రాజ్యాంగం లోని 5 షెడ్యూల్లో వారి పర్మిషన్ లేకుండా హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అటవీ సంపదను దోచుకుంటున్నాయని , ఆదాని అంబానీ కంపెనీలకు పర్మిషన్ ఇవ్వడం కోసం పదివేల సైన్యంతో గ్రామాలపై ఆదివాసీలపై దాడులు చేస్తూ హతమారుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కార్పొరేట్ ఏజెంట్లుగా మారిన ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హెూంశాఖ మినిస్టర్ హమీషాల, అప్రజా స్వామిక విధానాలను, వ్యతిరేకిస్తూ ప్రజలు విద్యార్థులు మేధావులు ప్రజాస్వామికవాదులు పోరాడాలని వారు. పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో దొనికె ఎల్లయ్య సోమయ్య నాగమ్మ సోమక్క దర్గయ్య ఏసోబు. లక్ష్మి నారాయణ ఉప్పలమ్మ మంగమ్మ ఉపేంద్ర కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకలు మతసామరస్యానికి ప్రతీక

### పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూర్ మార్చి 31(వార్తా ప్రభ)** రంజాన్ వేడుకలు మతసామ రస్యానికి ప్రతిగాని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారంపవిత్రమైన రంజాన్ పర్వదిన సందర్భంగా, తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాలకుర్తి నియోజకవర్గ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మత సౌహార్దాన్ని ప్రదర్శిస్తూ, అందరితో ఆధ్యాత్మికంగా కలిసిపోయారు..ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,రంజాన్ అనేది త్యాగానికి, ఉపవాసానికి, దయా కరుణలకు ప్రతీక అని, ఈ పవిత్రమైన నెలలో మనం ఒకరికొకరం సహాయ సహకారాలు అందించుకోవాలన్నారు. మత, కుల, భాష భేదాలు లేకుండా మనం అన్నదమ్ముల్లాగా అందరూ శాంతిగా, ఆనందంగా ఉండే సమాజం మన లక్ష్యంగా ముస్లిం సోదరులు పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములై ఉండటం గర్వకారణం అన్నారు. రంజాన్ పండుగ మీ జీవితాల్లో శాంతి, ఆనందం, అభివృద్ధిని తీసుకురావాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆమె తెలిపారు.అనంతరం ముస్లిం పెద్దలను కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేసిన వారు గ్రామ ప్రజలతో ముచ్చటిస్తూ వారి అభివృద్ధి అవసరాలపై చర్చించారు.

## మనిషిలోని ద్వేష భావాన్ని, ఆధర్మాన్ని రూపు మాపే గొప్ప పండుగ "రంజాన్".

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, మార్చ్31(వార్తప్రభ):**పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. సోమవారం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మూసాపేట లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చున్ను పాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్ నివాసంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొని, ముస్లిం సోదర సొదరీమణులకు రంజాన్ పండుగ మీ కుటుంబాల్లో ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలు నిండాలని కోరుకుంటు స్వీట్లు తినిపించి, శుభాకాంక్షలు తెలియచేసి, వారు ఇచ్చిన కుటుంబ ఆథిత్య విందులో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి,ఈ రోజు పండుగజరుపుకుంటున్న ముస్లింలందరికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం, ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని కోరుకున్నట్టు తెలిపారు, ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా మత సామరస్యం వెల్లువిరుస్తు ఉంటాయాన్ని, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని కులాలకు మతాలకి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ జమీర్ సహేబ్, నరసింహ యాదవ్, సుంకన్న, కలికోట బాలరాజ్, కలికోట మహేష్, శ్రీకాంత్ ముదిరాజ్, శేఖర్ గజానంద్, అంజి రెడ్డి, మస్తాన్ రెడ్డి, నజీర్, కొమ్ము బాబు, శ్రీధర్, శేషగిరి, కళ్యాణ్, పవన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గడ్డమణుగు లో చర్చి కి కోగంటి సత్యం ఆర్థిక వితరణ



**జి.కొండూరు :మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని గడ్డమణుగు గ్రామంలోని దేవుని పిలుపు శక్తి సంఘం చర్చి అభివృద్ధి పనుల నిమిత్తం ప్రముఖ పారిశ్రామిక వేత కోగంటి సత్యం రూ. 18,000 లను వితరణ గా అందజేశారు.చెక్కును టిడిపి సీనియర్ నాయకులు గరికపాటి జైపాల్, కోగంటి సత్యం ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ప్రసాద్, సూరిబాబు, బాబురావు,వాసు, రవి చేతులు మీదుగా చర్చి పాస్టర్ వై ప్రభాకరరావు అందుకు న్నారు.దేవుని పిలుపు శక్తి సంఘం పెద్దల కోరిక మేరకు విరాళం అందజేసినట్లు కోగంటి సత్యం ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డమణుగు గ్రామస్తులు మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్‌కో రేటు..!...

**● సిబ్బందిని డాక్యుమెంట్ రైటర్లను ఏజెంట్లుగా పెట్టుకొని దందా ● అవినీతి మయంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ● రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. ● అడిగినంత ఇస్తే కానీ ఇళ్లు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ఎల్ఆర్ఎస్ ప్లాట్లు కావడం లేదు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భద్రాద్రి జిల్లా, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా కొనసాగుతుంది రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. అడిగినంత ఇస్తే కానీ ఇళ్లు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ఎల్ఆర్ఎస్ ప్లాట్లు కావడం లేదు అంటున్న ప్రజలు ఔట్ సోర్సింగ్ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ముడుపులను పుచ్చుకుంటున్నారు. అన్నీ సక్రమంగా ఉన్నా.. ఏదో ఒక తిరకాసు పెడుతూ ఇబ్బందికి గురి చేస్తున్నారు జిల్లాల్లోనైతే రూ.10 వేల నుంచి రూ.40 వేల వరకు, కొన్ని పెద్ద రిజిస్ట్రేషన్లపై ఏకంగా రూ.లక్షపైనే దండుకుంటున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు సిబ్బంది వాటా ముట్టజెప్పితేనే రిజిస్ట్రేషన్ పని పూర్తవుతోంది. సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారుల పనితీరుపై ఇప్పటికే పలువురు పట్టణవాసులు ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదులు చేశారట అయినా చర్యల్లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. సిబ్బందిని డాక్యుమెంట్ రైటర్లను ఏజెంట్లుగా పెట్టుకొని దందా సాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. మొత్తంగా పైసలిస్తే కానీ.. పనికావడం లేదట. పని త్వరగా పూర్తికావాలంటే అధికారుల చేతులు తడపాల్సిందే.అసలు ఎలాంటి రిస్క్ లేకుండా పేపర్ వర్క్ స్మూత్‌గా అయిపోవాలంటే మధ్యవర్తులను సంప్రదించాల్సిందే. ప్రతీపనికి రేటు ఫిక్స్ చేసి మరీ కార్యాలయ అధికారులు మధ్యవర్తులను నియమించుకుని అడ్డగోలుగా దండుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొత్తంగా జిల్లా సబ్ రిజిస్ట్రేసన్ కార్యాలయంలో మూడు లంచాలు.. ఆరు అక్రమాలుగా అవినీతి వర్ధిల్లుతోంది. కార్యాలయంలో వివిధ సేవలకు సమయపాలన అంటూ లేకపోవడం గమనార్హం. జిల్లా కేంద్రంలో ఇబ్బడి ముబ్బడిగా వెంచర్లు వెలుస్తున్నాయి. వీటికి ఎటువంటి అనుమతులులేవు. ఇది సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులకు కాసులు కురిపిస్తోంది. ప్లాట్‌కు రూ.10 వేలు ఇస్తే చాలు, అభ్యంతరాలు లేకుండా,నిబంధనలను తుంగలో తొక్కి, ఎంచక్కా రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు సమాచారం. కార్యాలయంలో చేయి తడపందే ఏ పనీ జరగడం లేదు.భూములు, స్థలాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు రూ.లక్షకు రూ.2 వేలవంతున రేటు




నిర్ణయించి వసూలు చేస్తున్నట్లు సమాచారం. అంతా దళారుల ద్వారానే ఈ వ్యవహారం నడుస్తుండటం గమనార్హం. డాక్యుమెంటు విలువ పెరిగే కొద్దీ మామూళ్లు కూడా పెంచి గుంజుతున్నట్లు తెలుస్తోంది. స్థలాల రిజిస్ట్రేషన్లలో ఒక్కో ప్లాటుకు రూ. 3వేల నుంచి రూ.10వేల వరకు వసూలు . అనుమతుల్లేని వెంచర్ల ప్లాటుకు అయితే రూ.15వేలకు పైమాటేనట. ఇలా ప్రతి నెలా రూ. లక్షల మాముళ్లు అధికారుల జేబుల్లోకి వెళ్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇక నాన్ లే అవుట్ ప్లాట్లకు ఎల్ఆర్ఎస్, లింక్ డాక్యుమెంట్లు లేకున్నా, రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లుగా ఆరోపణలున్నాయి. అంతేగాకుండా చెరువు, అసైన్డ్ భూములకు సంబంధించి అక్రమ లే అవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం గమనార్హం. రియల్ ఎస్టేట్ వ్యాపారులతోపాటు కొంతమంది ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లుగా ఉన్నతాధికారులకు చెబుతున్నా... గట్టి మాముళ్లు అందడమే అసలు రహస్యంగా తెలుస్తోంది.

**ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది** . రైటర్ల ద్వారానే మొత్తం అవినీతి వ్యవహారం నడిచినట్లుగా తెలుస్తోంది. ఇష్టారాజ్యంగా జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లినట్లుగా విశ్వసనీయంగా తెలిసింది. అయితే ఎందుకనో ఉన్నతాధికారులు మౌనంగా ఉండిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఉన్నతాధికారులు రంగంలోకి దిగితే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అనేక అవినీతి, అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది

**కార్యాలయంలో రైటర్ల హవా నడుస్తుంది** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల హల్చల్ చేస్తున్నారు. అధికారుల క్యాబిన్లలో కూర్చొంటూ రేట్లు ఫిక్స్ చేస్తుండటం గమనార్హం. కార్యాలయంలో అధికారులకన్నా.. రైటర్ల హడావుడే ఎక్కువగా కనిపిస్తుండటం విశేషం. రిజిస్టేషన్? కార్యాలయం సమీపంలో అనధికారికంగా ఆఫీసులను ఏర్పాటు చేసుకున్న కొంతమంది రైటర్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు.కొనుగోలు, అమ్మకందారుల డాక్యుమెంట్లను రెడీ చేయాల్సిన రైటర్లు సబ్?రిజిస్ట్రార్?సిబ్బందికి అదనపు ఆదాయ వనరుగా మారారు.అక్రమాలు బయట పడకుండా, సిబ్బంది తప్పులు ఎవరికీ కనపడకుండా చూడడంలో వీరే అధికారులకు అన్ని విధాలుగా రక్షణగా ఉంటున్నట్లు సమాచారం. వారిని కాదని నేరుగా కార్యాలయంలో అధికారులను సంప్రదించినా పనులు కావని, ఫైళ్లు కదలవని కొంతమంద అనుభవపూర్వకంగా చెబుతుండటం గమనార్హం.అధికారులు కొర్రీలు పెడుతూ పార్టీలను తిప్పించుకుంటారు. దృష్టి సారించాల్సిన అధికారులు వారి వారి కార్యాలయాలకే పరిమితమవుతున్నారు. కొందరు పై ఫిర్యాదులు వచ్చినా కొంతమంది తొక్కి పెడుతున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి

## ఉగాది వేడుకల్లో పాత్రికేయ మిత్రులు.



**ఆగిరిపల్లి, మార్చి 31(వార్త ప్రభ )**శ్రీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో శ్రీ శోభనాచాల ప్రెస్ క్లబ్ ఆగిరిపల్లి పాత్రికేయ సభ్యులు ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆర్వి ఎన్ రాజశేఖర్ నైత్వం లో నిర్వహించిన సమావేశం లో అన్ని పత్రికల పాత్రికేయ మిత్రులు పాల్గొని ఒకరికొకరు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలకు సర్వం సిద్ధం

### ఎంపీడీవో చిన్న రాట్నాలు



**విస్సన్నపేట మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలో రెండు మరియు మూడు తేదీలలో బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంపీడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు. రెండవ తేదీన విస్సన్నపేట మండల కేంద్రంలో ఉన్న బీసీ అభ్యర్థులకు మూడవ తేదీన మండలంలోని ఇతర గ్రామాల బీసీ సామాజిక వర్గ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో చెప్పారు. నాలుగవ తేదీన ఏ కొండూరు మండలం బీసీ సామాజిక వర్గ లబ్ధిదారుల ఎన్నిక జరగనున్నట్లు తను ఇంచార్జి ఎంపీడీవో గా పర్యవేక్షించడం జరుగుతోందన్నారు.

## పలు పరామర్శల్లో ఎమ్మెల్యే కాగిత



**కృత్తివెన్ను మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సోమవారం నాడు మండల పరిధిలోగల సంఘమూడి గ్రామంలో పర్యటించి ఇటీవల మృతి చెందిన కూనసాని వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియపరిచారు ఈ పర్యటనలో ఎమ్మెల్యే కాగిత తో పాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఒడుగు తులసిరావు కృత్తివెన్ను మండల డిసి చైర్మన్ నెక్కంటి భాస్కరరావు కొమళ్ళ పూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనువాసరావు తదితర కూటమి సభ్యులు పాల్గొన్నారు

## ఈద్గా అభివృద్ధి కి నిధులు కేటాయింపు

### ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ కి కృతజ్ఞతలు తెలిపిన కవులూరు ముస్లిం పెద్దలు



**జి.కొండూరు :మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని కవులూరు గ్రామంలో ఈద్గా అభివృద్ధి కి జి.కొండూరు మండల పరిషత్ నుంచి రూ. 4 లక్షలు కేటాయించడం జరిగింది. దీనికి కృత్ణతగా ముస్లిం మత పెద్దలు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మను సోమవారం గ్రామానికి ఆహ్వానించి ఆమెకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.మండల పరిషత్ నుంచి నిధులు కేటాయించటంతో ఈద్గా ను అభివృద్ధి చేసుకున్నామని ముస్లిం సోదరులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండా మరియమ్మ, ఎంపీటీసీ సభ్యులు మధు బాబు, ఎస్ఐ సతీష్ కుమార్,వైసీపీ గ్రామ కన్వీనర్ చెరుకూరి సాంబశివరావు, బెజవాడ వీరయ్య , ఈలప్రోలు శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ముస్తఫా , వెంకటేశ్వరవు , చెరుకూరి శ్రీనివాస్ , మల్లికార్జున రావు, గఫూర్ , షేక్ సర్దార్ , ఈబాధుల్లా , అన్సారీ, జాంగిర్, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి ఉత్సవాలకు హరీష్ రావుకు ఆహ్వానం...

**సిద్దిపేట మార్చి 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సిద్దిపేట పట్టణం శ్రీరామ నవమి సందర్భంగా రావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆలయ నిర్వాహకులు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నంగునూర్ మండలం నర్మేట గ్రామంలోని రామాలయం, సిద్దిపేట పట్టణం లోని హరిప్రియ నగర్ లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ, శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం, గణేష్ నగర్ శ్రీ ప్రసనంజనేయ స్వామి దేవాలయం, శ్రీ రామ రాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయం లో జరిగే ఉత్సవాలకు రావాలని ఆలయ నిర్వహకులు హరీష్ రావు గారికి పత్రిక అందజేసి ఆహ్వానం పలికారు..

## జనసేన పార్టీ బలోపేతం దిశగా గుడివాడ నాయకుల ఐక్యవేదిక సమావేశం



**గుడివాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** గుడివాడ జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా జనసేన పార్టీ నాయకులందరినీ ఒకే వేదిక మీదకు తీసుకురావాలనే దృఢ సంకల్పంతో శుభంకర మానవ మహోదయ క్షేత్రం. వ్యవస్థాపకులు రామిశెట్టి మురళి మోహన్ జనసేన పార్టీ ఐక్యవేదిక నిర్వహించారు. ఆ కార్యక్రమంలో ఆయన సంస్థ 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పూర్వ విలేఖరి లక్ష్మణరావు కు 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఆయన జనసేన పార్టీకి మద్దతుగా ఉంటూ పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకువెళతానని.. జనసేన పార్టీ నాయకులతో కలిసి ప్రయాణిస్తానని అందుకు మీరు ఐకమత్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుడివాడ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ చేతుల మీదుగా నగదును అందించారు. అలాగే గుడివాడ జనసేన పార్టీ నాయకులు సందు పవన్, పేర్ని జగన్, పాలంకి సారధి అందరూ ఒకే వేదిక మీదకు వచ్చి జనసేన పార్టీని ఐకమత్యంగా బలోపేతం చేయాలని నిర్ణయించుకున్నారు.

## వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి - టూ టౌన్ సిఐ చిన్ని నాగ ప్రసాద్



**గుడివాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** బంటుమిల్లి రోడ్డు శ్రీనివాస సెంటర్లో కుటుంబ సభ్యులు కొత్త వీర్రాజు, కంచర్ల సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం మణికంఠ క్యాటరింగ్ నాగరాజు ఏర్పాటుచేసిన వేసవి చలివేంద్రాన్ని టూ టౌన్ సిఐ చిన్ని నాగప్రసాద్ ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాటసారులకు ఆయన మజ్జిగ పంపిణీ చేశారు. ఈ ఏడాది వేసవి ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వేసవి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సిఐ నాగ ప్రసాద్ సూచించారు. నిత్యం రద్దీగా ఉండే బంటుమిల్లి రోడ్డులో చలివేంద్రం ఏర్పాటుచేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పెద్ది కిషోర్, రిటైల్ కిరణ్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్త వీరయ్య, ప్రముఖ వ్యాపారవేత్త కొత్త కుమార స్వామి, స్థానిక వ్యాపారులు చిన్న పెంటయ్య, పెద పెంటయ్య, ఏల్చూరి ఫణి కుమార్, మొగసాల ప్రకాష్, వడ్డాది రాము, పప్పు యాదవ్, మరియు క్యాటరింగ్ నాగరాజు ఫ్రెండ్స్ సర్కిల్ స్థానిక కార్మికులు పాల్గొన్నారు.

## సమాజంలో సాహిత్యం అంతర్భాగం - రెవిన్యూ సూపరింటెండెంట్ కె.రామశివ



**గుడివాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** సమాజంలో సాహిత్యం అంతర్భాగమని తహసీల్దార్ కార్యాలయ సూపరెంటెండెంట్ కె.రామశివ పేర్కొన్నారు. భారతీ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హోమ్ లో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రుద్రపాక పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు పద్యకవి శిరోమణి పి వి ఎన్ వి రాజకుమారి రచించిన "వాణీ శతకం" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్యంలో వాస్తవం లేదా ఊహాజనితం, వర్ణన, అశువు ఉండవచ్చు అని అవి సమాజ హితానికి మేలు చేసే దిశగా అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలి అన్నారు. ముందుగా డా.కొడాలి సోమసుందరరావు పంచాంగ శ్రవణం నిర్వహించారు. వాణీ శతకాన్ని రిటైర్డ్ డైట్ ప్రిన్సిపాల్ ఎంవిజి ఆంజనేయులు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్ష కార్యదర్శులు డిఆర్బీ ప్రసాద్, మోకా మాధవరావు, ఉపాధ్యక్షులు వి వి రాఘవాచారి, కోశాధికారి అవిర్నేని వెంకటేశ్వరరావు, చోడవరపు రూప, ఎండిఓ వి వై విష్ణుప్రసాద్, ఎన్జీజివో సెక్రటరీ జి.రాజేంద్రప్రసాద్, పోలుకొండ నాగభూషణం, కె.బ్రహ్మాజి, కె.రమణ బాబు, వంగా శ్రీనివాస్, ఎంఎస్వీ సత్యనారాయణ బాబు, మట్టా రాజా, పివి సత్యనారాయణ, నరహరశెట్టి ప్రసాద్, మహిళా వాకర్స్ నాయకురాలు జె వి వి కుమారి, జి.మలియాద్రి, హెచ్ ఆర్ చంద్రం, పాలపర్తి కిషోర్, జన్ను చిరంజీవి రావు, సయ్యద్ గఫార్, పి.అనిల్ కుమార్, ఆశూరి శ్రీనివాస్, ముళ్ళపూడి శ్రీనివాస్, మాటూరి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ "శుభాకాంక్షలు" తెలిపిన టీడీపీ నేత కృష్ణమూర్తి



**పెనుగంచిప్రోలు,మార్చి 31 (వార్తాప్రభ) :** ఈ రంజాన్ మీ కుటుంబాల్లో వెలుగులు నింపాలని, అల్లాహ్ కరుణతో మీకు సిరిసంపదలు కలగాలని కోరుకుంటున్నాను. ఈద్–ఉల్–ఫితర్ ఉపవాస దీక్షలు ముగించి పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ "శుభాకాంక్షలు " తెలిపిన టిడిపి నేత మాజీ జెడ్ పీ టీ సి, గజ్జి కృష్ణ మూర్తి యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలందరూ కలిసి జరుపుకునే పవిత్రమైన పండుగ రంజాన్. అన్ని రాష్ట్రాలు, దేశాల్లో ఈ పండుగ ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. రంజాన్ పండుగకు నెల ముందు నుంచే అల్లాహ్‌పైన భక్తితో ఉపవాస దీక్షలో ఉంటారు. ఆ సమయంలో ముస్లిం సోదరులు ఎన్నో దాన ధర్మాలు (జకాత్) చేపడతారు. అది వారిలోని దయాగుణానికి ప్రతీక. పేదల ఆకలిబాధలు తెలుసుకోవడమే ఉపవాస దీక్షల వెనకున్న గొప్ప ఉద్దేశం. రంజాన్ ప్రార్థనలు అల్లాహ్ తప్పకుండా నెరవేరుస్తాడని ఖురాన్ చెబుతోంది అన్ని అన్నారు.

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు..

● గుడివాడలోని మసీదుల్లో భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు..






**గుడివాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** పట్టణంలో ఈద్–ఉల్–ఫితర్ రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని మియాఖాన్, నూర్, గుల్జార్ చౌక్, షాహీ తదితర మసీదుల్లో సోమవారం ఉదయం నిర్వహించిన రంజాన్ ప్రార్థనల్లో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. మత గురువులు పవిత్ర ఖురాన్ సందేశాన్ని ప్రవచించి.. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసం ప్రపంచంలోని ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని మైనార్టీ పెద్దలు షేక్ ఇబ్రహీం అన్నారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు చేస్తు, జకాత్, ఫిత్రాల పేరుతో దానధర్మాలు చేసే ముస్లిం సోదరులు ప్రపంచవ్యాప్తంగా నేడు రంజాన్ వేడుకలను ఎంతో జరుపుకుంటు.. భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలో పాల్గొంటారని మైనార్టీ నేత సయ్యద్ గఫార్ పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా ప్రపంచ శాంతి.. మానవాళి హితం కోరుతూ మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నినాదాలు.. :** వక్ఫ్ బోర్డు బిల్లు కు వ్యతిరేకంగా ఈరోజు గుడివాడ పట్టణ కార్మికనగర్ లో మసీదు ఆవరణలో ముస్లింలు వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఇది ముస్లింలకు సంబంధించిన కాబట్టి ఈ బిల్లును ముస్లిం జాతి మొత్తం వ్యతిరేకిస్తున్నది ఇట్లు ముస్లిం సమైక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు హాజీ సయ్యద్ మహబూబ్ అలీ మరియు కార్మిక నగర్ మసీదు కమిటీ అమీర్ భాష అధ్యక్షులు..

# లంకమ్మ ఆలయంలో ఉగాది వేడుకలు

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు..







**అవనిగడ్డ,మార్చి 31 (వార్తాప్రభ) :** దివిసీమ దైవంగా భక్తుల పూజలు అందుకుంటున్న అవనిగడ్డ శ్రీ లంకమ్మ తల్లి అమ్మవారి దేవస్థానంలో ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ సతీమణి మండలి విజయలక్ష్మి, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ అధికారి దేవస్థానం ఈవో యార్లగడ్డ శ్రీనివాసు వారికి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ సతీమణి మండలి విజయలక్ష్మి నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ –సాయి సుప్రియ దంపతులు, ఎమ్మెల్యే కుమార్తె శీలం కృష్ణప్రభ –అశ్విన్ కుమార్ దంపతులు తమ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. అమ్మవారి దేవాలయ అర్చకులు లంకమ్మ తల్లి ప్రసాదం, ఆశీస్సులు అందజేసి వారిని ఘనంగా సత్కరించారు.

**వేద పండితులకు ఈఓ గోపాలరావు సన్మానం.. :** సోమవారం ఉగాది పర్వదిన సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం లో పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారని అని దేవస్థాన కార్యనిర్వహణ అధికారి కె వి గోపాలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు.. మరియు వేద పండితులు ఇద్దరు సన్మాన కార్యక్రమం చేయడం జరిగినది.

**భక్తులకు మజ్జిగ పంపిణీ.. :** కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య గుడివాడ ఈరోజు విశ్వ వసు నామ సంవత్సరం అందరికీ ఉగాది పండగ శుభాకాంక్షలు.. గుడివాడ –వాసవి చౌక్ వద్ద కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నా భార్య కొనకళ్ళ వెంకటేశ్వరమ్మ జ్ఞాపకార్థం భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం పార్లమెంటరీ బిజెపి కన్వీనర్ సూరే గాంధీ ప్రారంభించగా, ఆర్యవైశ్య కళ్యాణ మందిరం అధ్యక్షులు పోకూరి మోహన్ రావు, బొగ్గరపు తిరుపతయ్య, సామి రామ్మోహన్రావు, చెక్క ఉమాశంకర్, చంద్రశేఖరు, బొప్పన కుటుంబరావు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి : కూటమి నాయకులు

● రెండవ భద్రాద్రి, మోటూరు శ్రీ సీతారామ స్వామి వారి తిరుక్కళ్యాణ.. ప్రచార పత్రికలు ఆవిష్కరించిన కూటమి నాయకులు..



**గుడివాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన గుడివాడ మండలం మోటూరు గ్రామంలోని శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానంలో స్వామివారి తిరుక్కళ్యాణ మహోత్సవాల ప్రచార గోడపత్రికలను గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు లు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకల ఏర్పాట్ల వివరాలను ఉత్సవ కమిటీ సభ్యులు.. కూటమి నాయకులకు వివరించారు. ఏప్రిల్ 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు దేవస్థానంలో స్వామివారి తిరుక్కళ్యాణ మహోత్సవాలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. రెండు అపర భద్రాద్రిగా పేరుగాంచిన మోటూరు శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానంలో తిరుక్కళ్యాణ వేడుకలు వైభవోపేతంగా జరగాలని.. ఆరో తేదీన జరిగే శ్రీరామనవమి పర్వదిన వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని కూటమి నాయకులు భగవంతున్నీ ప్రార్థించారు. శ్రీ సీతారామస్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహనరావు, దేవస్థానం కమిటీ సభ్యులు ఆనందాసు వెంకటరమయ్యనాయుడు, మానేపల్లి సురేష్, గంట వంశీ, గంగణపల్లి రాజ్యలక్ష్మి, యార్లగడ్డ నాగమణి, కోడూరు సుధారాణి, గురువెల్లి సంతోషిని, పంతగాని స్వాతి, గంట చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## రాపా డిజిటల్ లాన్సర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభం



**హనుమాన్ జంక్షన్, మార్చి 31 (వార్తాప్రభ) :** రాపా డిజిటల్ లాన్సర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ను ఆదివారం ఉదయం పారిశ్రామికవేత్త, విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టి,డాక్టర్ పుట్టగుంట సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార కార్యకలాపాలను సంస్థ అభివృద్ధికి తమ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.రోజ రోజుకు పెరుగుతున్న టెక్నాలజికి అనుగుణంగా రాపా డిజిటల్ లాన్సర్ టెక్నాలజీస్ దూసుకు వెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు అరుణ్, అజిత్, పూజిత్ మాట్లాడుతూ, "రాపా డిజిటల్ లాన్సర్ టెక్నాలజీస్ లక్ష్యం నాణ్యతతో కూడిన డిజిటల్ మార్కెటింగ్ సేవలను అందించడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా నైపుణ్యం కలిగిన ఫ్రీలాన్స్ నిపుణులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కంపెనీ ఆధ్వర్యంలో Digitallancer.in అనే విభాగం ద్వారా డిజిటల్ మార్కెటింగ్, గ్రాఫిక్ డిజైన్, వీడియో ఎడిటింగ్, మరియు వెబ్ డెవలప్‌మెంట్ వంటి సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరి శ్రీనివాసరావు, లయన్ తాడి రంగారావు,లయన్ నందిగం స్వామి, వడ్డి వాసవీ దేవి తదితరులు పాల్గొన్నారు.

## కళింగ భవన్ ఏర్పాటుకు కృషి చేస్తా.. మజ్జాడ నాగరాజు

● కళింగ పెద్దలు డా॥ తమ్మినేని నారాయణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు..



**గుడివాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** సోమవారం విజయవాడ –భవానిపురం నివాసంలో కళింగ పెద్దలు డాక్టర్ తమ్మినేని నారాయణ మూర్తి గారిని కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి.. ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పార్టీపరంగా మీకు సముచితమైన కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు మాకు చాలా సంతోషంగా ఉందని హర్షం ప్రకటించారు. ప్రభుత్వపరంగా కమ్యూనిటీ అభివృద్ధికి మీ వంతు బాధ్యతను నిర్వహించాలని మజ్జాడకు సూచించారు. త్వరలోనే గుడివాడ కైకలూరు నియోజకవర్గాల్లో ఉన్న కళింగ పెద్దలను కలిసి గుడివాడ పరిధిలో కళింగ భవనం నిర్మాణానికి కావలసిన సహాయ సహకారాలు అందించాలని కోరుతామని మజ్జాడ, నారాయణ మూర్తికి వివరించారు. ఈ క్రమంలో కళింగ భవన నిర్మాణానికి మీ వంతు సహాయ సహకారాలు మాకు అందించాలని డాక్టర్ నారాయణ మూర్తి గారిని మజ్జాడ కోరారు. తప్పనిసరిగా నా వంతు సహాయాన్ని అందిస్తానని నారాయణమూర్తి మజ్జాడకు తెలియజేశారు.

## ప్రతి ఉగాది నవ్వుల నామ సంవత్సరం కావాలి!

-ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ జానకిరాం..




**గుడివాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** ఏటా ఉగాది పేరుతో వచ్చినా అది నవ్వుల నామ సంవత్సరం అనిపించేలా ప్రజలు నవ్వుతూ గడపాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఒరిస్సా) చీఫ్ మేనేజర్ ఎం.జానకి రాం అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక వీర బ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానంలో జరిగిన విశ్వావసు ఉగాది వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. విశ్వకర్మ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం మరియు గుడివాడ సాహితీ మిత్రులు సంస్థలు సంయుక్తంగా ఈ వేడుకలను నిర్వహించారు. అధ్యక్షత వహించిన వసుధ బసవేశ్వర రావు మాట్లాడుతూ విశ్వకర్మ ఉద్యోగ సంఘ కార్యక్రమాలను నిర్వహిస్తూనే, మరో వంక సంఘీయులలోని సాహిత్యాభిరుచిని కనిపెట్టి ప్రోత్సహిస్తున్నామన్నారు. అక్కినేని నాగేశ్వరరావు కళాశాల అధ్యాపకురాలు డా.ఎం సువర్చల, విశ్రాంత ఉపాధ్యాయులు వంగిపురపు వీర రాఘవాచారి, ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. తొలుత బ్రహ్మశ్రీ కందేవు వీర భోగ వసంతారాయ శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించగా, బ్రహ్మశ్రీ కవులూరు వర ప్రసాద్ సిద్ధాంతి ఆశీస్సులు అందజేశారు. సాహితీ మిత్రులు సంస్థ ఇటీవల నిర్వహించిన కవితల పోటీల విజేతలు డా. పామర్తి లీలావతి, పి.వి.వి.నాగ రాజకుమారి లను, కవిత్వ రంగంలో విశేష కృషి చేస్తున్న బత్తిన ఆగస్త్యేస్వరరావు, ఆముదాల గోపిలను ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో సాహితీ మిత్రులు సంస్థ సభ్యులు పాల్గొని తమతమ కవితలు వినిపించారు.

## క్రమ శిక్షణ,దాతృత్వం, ధార్మిక చింతనల కలియిక రంజాన్

● మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావు



**నందిగామ,మార్చి 31 (వార్తాప్రభ) :** రంజాన్ మాసం క్రమశిక్షణ, ధాతృత్వం, ధార్మిక చింతనల కలియిక అని డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు తెలిపారు.సోమవారం స్థానిక ఈద్గా, పెద్ద మజిద్ ల వద్ద రంజాన్ సందర్భంగా జరిగిన ప్రార్థనలలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్రావు పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ నెలరోజులు కఠోర వ్రతం పాటించిన వారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం లభించే రోజు ఈ పండుగ రోజు అని ఆయన అన్నారు.రంజాన్ మాసంలో వికసించిన ఆధ్యాత్మికత, ప్రేమ, దయ, సామరస్యపు కుసుమాలు ప్రజల జీవితాలలో గుభాళించాలని ఆయన ఆకాంక్షించారు. ఉపవాసంతో ఆకలి దప్పులతో మనిషిని భాదించడం కాదు పేదవాడి ఆకలి బాధలు తెలుసుకోవడమే "ఇస్లాం" ఉద్దేశ్యమన్నారు. దుష్టచింతల్ని , దురాగతాన్ని, కుహన సంస్కారాన్ని ఎదుర్కొని సత్ప్రవర్తనను నమాజ్ నేర్పిస్తుందన్నారు.ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ గ్రంధం ఆవిష్కరించిందనీ, రోజా (ఉపవాస వ్రతం) ఆరాధనను దైవం ఈ మాసం లోనే నిర్ణయించినందున రంజాన్ పండుగకు పవిత్రత, గొప్పదనం వచ్చాయని ఆయన వివరించారు.ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యార్లగడ్డ వెంకటేశ్వరరావు మృతి బిళ్ళనపల్లి గ్రామానికి తీరని లోటు

● బిళ్ళనపల్లిలో జరిగిన పెద్దకర్మలో యార్లగడ్డ వెంకటేశ్వరరావుకు ఘనంగా నివాళులర్పించిన టి.డి.పి నేతలు



**హనుమాన్ జంక్షన్,మార్చి 31 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బిళ్ళనపల్లి గ్రామ సీనియర్ టి.డి.పి నాయకులు, పి.ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు (76) అనారోగ్యంతో ఇటీవల మరణించటం జరిగింది. గ్రామంలో ఆయన పెద్దకర్మను కుటుంబసభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సోదరులు యార్లగడ్డ సతీష్ బాబు, గన్నవరం మాజీ శాసనసభ్యులు డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఇద్దరు కుమారులు, కుమార్తెకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు బిళ్ళనపల్లి నుంచి మాట్లాడుతూ డీలిమిటేషన్ కు ముందు నూజివీడు నియోజకవర్గంలో ఉన్న బిళ్ళనపల్లిలో అప్పటి శాసనసభ్యులు కోటగిరి హనుమంతరావు ఆధ్వర్యంలో బిళ్ళనపల్లి గ్రామంలో పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులుగా, గ్రామ టి.డి.పి నాయకునిగా యార్లగడ్డ వెంకటేశ్వరరావు అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి బిళ్ళనపల్లి గ్రామాభివృద్ధికి, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేశారని, ఆయన మృతి బిళ్ళనపల్లి గ్రామానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టి.డి.పి ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబూరావు, జిల్లా తెలుగురైతు నాయకులు మొవ్వా వెంకటేశ్వరరావు, ఉంగుటూరు మండల టి.డి.పి అధ్యక్షులు ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, మడిచర్ల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ దేవినేని సత్యనారాయణ, టి.డి.పి నాయకులు వల్లూరుపల్లి నాని, అక్కినేని రవి, గ్రామ ప్రముఖులు కాకుమాను గోపి, ఆలూరి రామకృష్ణప్రసాద్, వెలివెల వెంకటేశ్వరరావు, మాదల శ్రీను, మండవ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ షోరూం ప్రారంభం





**అమలాపురం,మార్చి 31 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ భారతదేశ మార్కెట్లో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించాయని మలబార్ గోల్డ్ వజ్ర వైడూర్యాలు మోడల్స్ అందర్నీ ఆకట్టుకుంటున్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు ఉగాది సందర్భంగా. ఆదివారం అమలాపురం కేఎన్ఎఫ్ రోడ్ లో కొల్లూరి గున్నయ్య గారి బిల్డింగులో ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ జ్యువెలరీ షోరూం ను మంత్రి వాసంశెట్టి సుభాష్ లాంచనంగా ప్రారంభించారు షాపులోని వివిధ విభాగాలను ఎంపీ గంటి హరీష్ మాధుర్ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు యానాం మాజీ మంత్రి మల్లాది కృష్ణారావు ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు మరో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ లోని మోడల్స్ అందరికీ నచ్చుతాయన్నారు బంగారం వజ్రాలు నాణ్యత మన్నికకు బహిరంగ మార్కెట్లో అన్ని కంపెనీల మోడల్స్ పోటీనిస్తున్నాయని సుభాష్ కొనియాడారు అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ గోల్డ్ మార్కెట్ లో రాష్ట్రంలో మలబార్ గోల్డ్ కు ప్రత్యేక స్థానం ఉందన్నారు బంగారం కొనుగోలు దారులు మలబార్ వజ్రాభరణాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి కొనుగోలు చేస్తారని అన్నారు అమలాపురం వంటి వ్యవసాయ ప్రధానమైన పట్టణంలో మలబార్ గోల్డ్ షోరూం ను ఏర్పాటు చేయటం ముదవహం అన్నారు ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ అమలాపురం పట్టణంలో అనేక గోల్డ్ షోరూంలు ఏర్పాటు చేస్తున్నారని వీటిలో మలబార్ గోల్డ్ కు ప్రత్యేక స్థానం ఉందన్నారు మలబార్ గోల్డ్ ను ఆదరించే కస్టమర్లు కూడా ప్రత్యేకంగా ఉంటారని అమలాపురంలో ఏర్పాటు చేసిన షోరూమ్ మంచి విజయాలు సాధిస్తుందని ఆయన ఆకాంక్షించారు ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న గోల్డ్ షోరూమ్లలో మలబార్ గోల్డ్ సుదీర్ఘకాలంగా గోల్డ్ మార్కెట్ లో మన్ననతోందన్నారు కోట్లాదిమంది కస్టమర్లను కలిగి ఉన్న మలబార్ గోల్డ్ కు గోల్డ్ విపణిలో తిరుగులేని స్థానం కలిగి ఉందన్నారు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు అముడా ఛైర్మన్ అల్లాడి స్వామి నాయుడు గంధం పల్లంరాజు, భవన యజమాని కొల్లూరి చినబాబు, పాండిచ్చేరి మాజీమంత్రి మల్లాడి కృష్ణారావు, మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి నాగేంద్రమణి ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, ఏడిద శ్రీను, గండి స్వామి, కల్వకొలను తాతాజీ, నల్లా విష్ణు, ,వైసీపీ నాయకులు చెల్లుబోయిన శ్రీను, చిట్టూరి పెదబాబు, మట్టపర్తి నాగేంద్ర, దొమ్మేటి రాము, గోవాల రాజేష్, మున్సిపల్ కమిషనర్ కేవీవీఎస్ రాజు, మాజీ ఛైర్మన్ చిక్కాల గణేష్ ఆశెట్టి ఆదిబాబు తిక్కిరెడ్డి నేతాజీ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి మాజీ జెడటిసి అధికారి జయ వెంకటలక్ష్మి , మల్లుల పొలయ్య. వరద సూరిబాబు కౌన్సిలర్ల గండి హరిక స్వామి దొంగ సుధారాణి చిన్న, మరియు వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు పట్టణ ప్రముఖులు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ మేనేజ్మెంట్ టీం శ్రీ సిరాజ్ పీకే గారు రిటైల్ హెడ్ – రెస్ట్ ఆఫ్ ఇండియా, శ్రీ పెబిన్ గారు కోస్టల్ ఆంధ్ర ప్రదేశ్ జోనల్ హెడ్, శ్రీ అబిన్ గారు అమలాపురం బ్రాంచ్ హెడ్, వినియోగదారులు మరియు శ్రేయోభిలాషులు ఈ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బహుభాషల అధ్యయనం ఎంతో మేలు

## సిలికానాంధ్ర ఉగాది వేడుకల్లో యార్లగడ్డ



**విజయవాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** విభిన్న భాషలు నేర్చుకోవడం వ్యక్తిగతంగా ఎంతో ప్రయోజనకరమని, దానివల్ల భాషకు ప్రత్యేకమైన ప్రయోజనం ఉండబోదని విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. అమెరికా బే ఏరియాలో సిలికానాంధ్ర నిర్వహించిన ఉగాది వేడుకల్లో యార్లగడ్డ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన త్రిభాషా సూత్రం జాతీయ ఐక్యతకు సహాయ పడుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ ప్రతిపాదనలో హిందీని తప్పనిసరి చేయలేదని, అయితే మాతృభాషతో పాటు మరో భారతీయ భాషను అధ్యయనాన్ని ప్రోత్సహించడమే దీని ఉద్దేశమని ఆయన స్పష్టం చేసారు. ఏ భాషను నేర్చుకోవాలనేది పూర్తిగా తల్లిదండ్రులు, విద్యార్థులు, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. భారతీయ సంస్కృతి, తెలుగు సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల పరిరక్షణలో ప్రవాసాంధ్రులు చేస్తున్న కృషిని లక్ష్మీప్రసాద్ ప్రశంసించారు. విదేశాల్లో నివసిస్తున్నా, తమ మూలాలను మరవకుండా, యువతరానికి తెలుగు సంస్కృతిని అందించేందుకు సిలికానాంధ్ర చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి సిలికానాంధ్ర వ్యవస్థాపకుడు కుచిభొట్ల ఆనంద్ అధ్యక్షత వహించారు. ప్రత్యేక అతిథిగా భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ రెడ్డి హాజరయ్యారు. వేడుకలలో గరికిపాటి వెంకట ప్రభాకర్ ప్రదర్శించిన స్వరరాగావధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం అనంతరం అరిటాకు పై సంప్రదాయ తెలుగు విందు ఏర్పాటు చేసి, ఉగాది ఉత్సవాన్ని మరింత ఆనందోత్సాహభరితంగా మార్చారు.

# పసిబిడ్డకు ప్రాణదానం చేసిన పుట్టగుంట



**హనుమాన్ జంక్షన్, మార్చి 31 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం బొమ్ములూరుకు చెందిన ఆరు నెలల బాలుడు సోదిమెళ్ల అశ్విన్ కు ప్రాణ గండం తప్పింది. పుట్టుకతోనే మల ద్వారం లేకుండా జన్మించిన అశ్విన్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు..ఇప్పటికే రెండు సార్లు శస్త్రచికిత్స చేయాల్సి ఉండగా, ఇది చాలా సంక్లిష్టమైనది, ఖర్చుతో కూడుకున్నది కావడంతో తల్లిదండ్రులు రవికుమార్, రాజకుమారి దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డారు..శస్త్రచికిత్సకు లక్షల్లో ఖర్చవుతుందని, పైగా ప్రాణాలకు పూర్తి భరోసా ఇవ్వలేమని వైద్యులు చెప్పడంతో తల్లడిల్లిపోయారు..బాలుడి తల్లి రాజకుమారి స్వగ్రామం బాపులపాడు మండలం బొమ్ములూరు కావడంతో స్థానిక టీడీపీ నాయకుడు గండేపూడి నితీష్ ఆధ్వర్యంలో ఆరు నెలల క్రితం పారిశ్రామికవేత్త, పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ పుట్టగుంట సతీష్ కుమార్ ను ఆశ్రయించారు.. వెంటనే స్పందించిన ఆయన విజయవాడ ఆంధ్రా హాస్పిటల్ ఎండీ రమణమూర్తితో మాట్లాడారు.బాలుడికి శస్త్రచికిత్స చేయాలని, కోరారు.దీనికి రమణమూర్తి కూడా సానుకూలంగా స్పందించి తన వంతు తోడ్పాటు అందిస్తానని చెప్పారు. వైద్య ఖర్చులకయ్యే మొత్తాన్ని తానే భరిస్తానని పుట్టగుంట హామీ ఇచ్చారు..దీంతో ఆంధ్రా హాస్పిటల్ లో తొలుత ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. తదుపరి పరీక్షల అనంతరం ఈ కేసుని ఓ ఛాలెంజ్ గా తీసుకున్న సీనియర్ వైద్యులు డాక్టర్ పీవీ రామారావు, డాక్టర్ దండమూడి మేఘన ఆధ్వర్యంలోని వైద్య బృందం గత సంవత్సరం సెప్టెంబర్ లో మొదట, ఇటీవల రెండో శస్త్ర చికిత్స నిర్వహించారు.చిన్నారి అశ్విన్ పెను ఆపద నుంచి సురక్షితంగా బయటపడ్డాడని, ప్రస్తుతం బాలుడు కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. తమ బిడ్డ ప్రాణాలు కాపాడిన పుట్టగుంట సతీష్ కుమార్ కు బాలుడు తల్లిదండ్రులు, బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా రిజిస్టర్ ఉద్యోగులకు అవగాహన సదస్సు



**మచిలీపట్నం,మార్చి 31 (వార్తాప్రభ) :** మచిలీపట్నం సబ్ రిజిస్టర్ ఆఫీసులో ఈరోజు ఉద్యోగులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో డి ఐ జి విజయవాడ మరియు జిల్లా రిజిస్టర్ మచిలీపట్నం గారి ఆదేశాలతో జాయింట్ సబ్ రిజిస్టర్ 1 కే జగన్ మోహన్ రావు మరియు జాయింట్ సబ్ రిజిస్టర్ 2 నాగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ కొరకు నూతనంగా ప్రభుత్వం వారిచే అతి త్వరలో ప్రవేశపెట్టబోయే స్లాట్ బుకింగ్ విధానం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ కు, ప్రజలకు, రియల్టర్లకు,బిల్డర్లకు స్లాట్ బుకింగ్ విధానం గురించి కావలసిన సమాచారం అందించి దానిపై అవగాహన కలిగించారు. సదరు స్లాట్ బుకింగ్ విధానం అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్నదని రిజిస్టర్ కార్యాలయం వారు తెలియజేశారు.

# పెడన శ్రీ వాసవి క్షేత్రంలో ఘనంగా ఉగాది వేడుకలు



**పెడన,మార్చి 31 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య సంఘం శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ విశ్వా వసు నూతన తెలుగు సంవత్సర ఉగాది పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రమునందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయి బాబు శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మచిలీపట్నానికి చెందిన బ్రహ్మశ్రీ లక్ష్మీజ్జల రామకృష్ణ శాస్త్రి పంచాంగ శ్రవణం చెప్పిన విధానం పలువురు భక్తులను ఎంతగానో ఆకర్షించింది. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం డా. కొల్లూరి చిన్న వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు అధ్యక్షురాలు కొమ్మూరి విజయ దుర్గ రామకృష్ణశాస్త్రి సాయిబాబు శర్మ తదితరులను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. శ్రీ వాసవి క్షేత్రం సేవయే తమ కర్తవ్యం గా భావించి నిస్వార్థ సేవ చేస్తున్న కొల్లిపర నరసింహారావు కొల్లూరి భాస్కర్ కు పట్టణ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు ప్రతినిధులు నూతన వస్త్రాలు బహూకరించి సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు కార్యవర్గ సభ్యులు లలిత పారాయణం లింగాష్టకం అత్యంత భక్తి శ్రద్ధలతో చదివారు. అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు కార్యవర్గ సభ్యులు బోధినపల్లి శ్యాంప్రసాద్ సభ్యులు కొల్లూరి భాస్కర్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయ దుర్గ ప్రధాన కార్యదర్శి జవ్వాజి మాధవి శ్రీ వాసవి మహిళా మండలి ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కోశాధికారి పొన్నూరు అపర్ణ కార్యవర్గ సభ్యులు కొల్లూరి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య..

● 600 మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు...



**పెనుగంచిప్రోలు, మార్చి 31 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామం లో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష ఉండే ముస్లిం సోదరుల కోసం భారీ ఇఫ్తార్ విందును గ్రామ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పొందూరు సుధాకర్ ఏర్పాటు చేశారు. రంజాన్ మాసం అంతా ముస్లిం సోదరులు ఉపవాసం భక్తిశ్రద్ధలతో నమాజ్ ను ఆచరిస్తారు.ఈ సందర్భంగా పొందూరు సుధాకర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ రంజాన్ పండుగ ప్రజల జీవితాలలో సుఖసంతోషాన్ని నింపాలని ఆ అల్లాను కోరుకున్నట్టు తెలిపారు. కులమత బేధం లేకుండా ఇఫ్తార్ ఇందులో అందరూ పాల్గొనాలని కోరాను. ఈ ఇఫ్తార్ విందు సోదర భావాన్ని పెంపొందిస్తాయని, ముస్లిం సోదరులు చేసే కఠిన ఉపవాసాలు ఫలించాలని ఆ అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వచ్చే సంవత్సరం కూడా భారీ ఇఫ్తార్ విందు ఇచ్చేందుకు అల్లా కృప చూపాలని కోరారు. ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య. సీనియర్ నాయకుడు మాజీ ఛైర్మన్ అత్తులూరి అచ్యుతరా వు, తెలుగుదేశం పార్టీ యువత పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# కాకినాడ పోర్టు నుండి ఫిలీప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

● తొలివిడతగా 12,500 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి ● జెండా ఊపిన ప్రారంభించిన మంత్రి ఉత్తమ్



**కాకినాడ, మార్చి 31 (వార్తాప్రభ) :** కాకినాడ పోర్టు నుండి ఫిలిప్పీన్ దేశానికి ఓడ ద్వారా బియ్యం రవాణాను తెలంగాణకు చెందిన జల వనరులు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తం కుమార్ రెడ్డి సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. సోమవారం మంత్రి ఉత్తమ్ హైదరాబాదు నుంచి కాకినాడ పోర్టుకి హెలికాప్టర్ ద్వారా వచ్చారు.

కాకినాడ పోర్టు నుండి ఫిలీప్పీన్స్ దేశానికి తెలంగాణ బియ్యం రవాణా చేసే ప్రక్రియ ప్రారంభమైంది. తెలంగాణలో పోర్టు లేని నేపథ్యంలో డ్రై పోర్టు నిర్మించాలని అప్పటి తెలంగాణ సీఎం కె చంద్రశేఖరరావు ప్రయత్నించినా కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి చొరవతో ఈ ప్రక్రియ కార్యరూపం దాల్చింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఫిలిప్పీన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. తెలంగాణ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ కాకినాడ పోర్టు నుంచి షిప్ ద్వారా 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకున్న పరిస్థితిలో తొలి విడతగా 12,500 మెట్రిక్ టన్నుల తెలంగాణ బియ్యం ఎగుమతి కానుంది. ఆదిత్య బిర్లా గ్లోబల్ ట్రేడింగ్(సింగపూర్) పిటిఇ లిమిటెడ్ ఫిలిప్పీన్స్ ప్రభుత్వం తరపున ఈ రవాణా చేయనుంది. వియత్నాంకు చెందిన ఎంవి ట్రోన్గ్ ఎన్ షిప్ ద్వారా ఈ ఎగుమతి జరిగింది. తొలిసారిగా జరగనున్న ఈ అరుదైన కార్యక్రమాన్ని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు.

# దివంగత మాజీ విఆర్ఓ ఆంజనేయులు కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కాగిత



**కృత్తివెన్ను,మార్చి 31 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం మునిపెడ గ్రామ వాస్తవ్యులు మాజీ విఆర్ఓ తోట రామాంజనేయులు ఇటీవల మరణించిన విషయం పాఠకులకు విదితమే కొన్ని అనివార్య కారణాల వల్ల మాజీ విఆర్ఓ తోట రామాంజనేయులు మరణించిన రోజున పరామర్శించ లేకపోయిన స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సోమవారం నాడు రామాంజనేయులు కుటుంబాన్ని సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి తన సంతాపాన్ని తెలియపరిచారు ఎమ్మెల్యే కాగిత తో పాటు మాజీ నీటి సంఘం అధ్యక్షులు దాసరి ఆదినారాయణ తోట నాగబాబు దాసరి రాజు గంట రాంబాబు తోట జయ బాబు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఒడుగు తులసిరావు నడకుదుటి ఆంజనేయులు దాసరి మురళి కుమారస్వామి మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొని తోట రామాంజనేయులు కుటుంబ సభ్యులకు తమ సంతాపం తెలియపరిచారు

# అప్పనవీడు లో 300 కుటుంబాలకు మటన్ , మిల్క్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**హనుమాన్ జంక్షన్,మార్చి 31 (వార్తాప్రభ) :** దెందులూరు నియోజకవర్గం లోని అప్పనవీడు, ఏపూరు గ్రామాల్లోని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం ఇచ్చే విధంగా ప్రతి కుటుంబానికి మటన్ తో పాటు లీటర్ పాలు అందించారు. ఏలూరు రోడ్ మసిద్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో అప్పనవీడు, ఏపూరు గ్రామాల్లోని 300 కుటుంబాలకు ఇవి అందించారు. గంటసేపు ముస్లిం సోదరులతో కార్యకర్తలతో నాయకులతో గడిపారు, ఈ కార్యక్రమంలో మార్కెటి కమిటీ ఛైర్పర్సన్ గారపాటి రామసీత, పావులూరి రామారావు, వేమూరి శ్రీనివాసరావు, గుత్తా అనిల్ , లావేటి శ్రీనివాసరావు, గూడపాటి రాం ప్రసాద్ ,వడ్డి వాసవీదేవి,నరహరశెట్టి రమేష్ బాబు,మట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు వచ్చిన భక్తులకు మజ్జిగ పంపిణీ



**కోడూరు, మార్చి 31 (వార్తాప్రభ) :** కోడూరు గ్రామంలోని కొలువై యున్న శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవము నకు వచ్చిన భక్తులకు కోడూరు మండల వైసీపీ నాయకులు మజ్జిగ పంపిణీ చేశారు. సోమవారం వంతెన సెంటర్ నందు వైసిపి మండల ఉపాధ్యక్షులు బండే నాగరాజు,నాయకులుమాలే నరేష్ , ఆధ్వర్యంలో సుమారు 2000 మంది భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు యాధవరెడ్డి సత్యనారాయణ, మండల అధ్యక్షులు పరిసె మాధవరావు,వెన్నా ప్రసాద్, బడే గంగాధర్ రావు, పోతన నాగరాజు, వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సాగుతున్న గంగానమ్మ గ్రామోత్సవం



**కోడూరు, మార్చి 31 (వార్తాప్రభ) :** కోడూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ గంగానమ్మ అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా సాగుతుంది. ఆదివారం వేటపాలెం, వడ్డెరపాలెం, కోడూరు 3,5 వార్డులలో గ్రామోత్సవం కొనసాగుతున్నట్లు ఆలయ ధర్మకర్త కోట యుగంధర రావు తెలిపారు. డప్పుల వాయిద్యాల మధ్య,కఱ్ఱ సాధనాలు చేస్తూ భక్తులు ఇంటింటా అమ్మవారికి పసుపు నీళ్లు వారపోసి పూలు పళ్ళు టెంకాయలు అమ్మవారికి సమర్పించి తమ యొక్క మొక్కుబడులను చెల్లించుకుంటున్నారు. రేపు అనగా 31 రాత్రికి అమ్మవారు ఆలయ పునఃప్రవేశం చెయ్యవలసి ఉన్నందున భక్తులు ఈ విషయాన్ని గమనించి అమ్మవారి గ్రామోత్సవం ముందుకు సాగే విధంగా సహకరించాలని యుగంధర్ కోరారు.

# యాదవ కార్పొరేషన్ పాలక వర్గ ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయండి

● అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ పిలుపు



**విజయవాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** ఏప్రిల్ రెండవ తేదీ, బుధవారం ఉదయం 9 గంటల నుండి 12 గం. వరకు విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగే యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ ఛైర్మన్ గా గొల్లమండ్రి నర్సింహా యాదవ్ మరియు 15 మంది డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదవ, బీసీ మంత్రులు, ముఖ్య నాయకులు హాజరవుతున్న సందర్భంగా యాదవ మరియు బీసీ ప్రజానీకం వేలాదిగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కార్పోరేషన్ డైరెక్టర్లు తాడిబోయిన భాస్కరరావు యాదవ్, పెనుబోయిన మహేష్ యాదవ్, యాదవ మహాసభ నాయకులు పెగడ నరసింహారావు యాదవ్, నమ్మి భాను ప్రకాష్,తాడిబొయిన గోపి, తాడిబోయిన వేంకటేశ్వర రావు, తాడిబోయిన నవీన్ లు కోరారు.

# నేడు శ్రీ శ్యామశాస్త్రి గారి 263వ జయంత్యుత్సవము

**గుడివాడ,మార్చి 31 (వార్తాప్రభ) :** శ్రీశ్యామకృష్ణ గానసభ మరియు శ్రీత్యాగబ్రహ్మ వైభవ ప్రకాశసభ సంయుక్త ఆధ్వర్యంలో సంగీత త్రిమూర్తులలో ఒకరైన శ్రీ శ్యామశాస్త్రి గారి 263వ జయంతి ఉత్సవము జరుపుతున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు శ్రీమతి కావూరి శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ది. 01-04-2025, మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఉపద్రష్ట వారి సత్రంలో ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు, "విష్ణుభట్ల సోదరీమణులు" గా ప్రఖ్యాత చెందిన శ్రీమతి సరస్వతి, శ్రీమతి కృష్ణవేణి గార్ల శాస్త్రీయ సంగీత కచేరీ కలదనీ, కావున సంగీతాభిమానులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయవలసినదిగా తెలిపారు.

## పలు పరామర్శల్లో ఎమ్మెల్యే కాగిత

**కృత్తివెన్ను,మార్చి 31 (వార్తాప్రభ) :** స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సోమవారం నాడు మండల పరిధిలోగల సంఘమూడి గ్రామం లో పర్యటించి ఇటీవల మృతి చెందిన కూనసాని వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియపరిచారు ఈ పర్యటనలో ఎమ్మెల్యే కాగిత తో పాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఒడుగు తులసిరావు కృత్తివెన్ను మండల డిసి ఛైర్మన్ నెక్కంటి భాస్కరరావు కొమళ్ళ పూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనువాసరావు తదితర కూటమి సభ్యులు పాల్గొన్నారు



గన్నవరం గ్రామ పంచాయతీ దళితవాడ లో ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణా పనులు శర వేగంగా జరుతున్నాయి. నిర్మాణ పనులు దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్న నిడమర్తి నాగేశ్వరావు –గన్నవరం,మార్చి 31 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188